జూన్ 2013

*Magazine on Low External Input Sustainable Agriculture*
*Compilation of selected translated articles into Telugu*

# LEISA INDIA

## లీసా ఇండియా

తెలుగు ప్రత్యేక ప్రచురణ



# లీసా ఇండియా

జూన్ 2013 సంచిక 1

ఈ సంచికలోని వ్యాసాలు లీసా ఇండియాలో ప్రచురితమైన ఆంగ్ల వ్యాసాలనుండి ఎంపిక చేయబడ్డవి.

**ఎయమ్ఇ ఫౌండేషన్**

నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్, బనశంకరి, బెంగళూరు – 560 085

ఫోన్ : +91– 080 – 26699512

+91– 080 – 26699522

ఫ్యాక్స్ : +91–080–26699410

e mail: amebang@giasbg01.vsnl.net.in

**లీసా ఇండియా**

ఆంగ్లంలో లీసా ఇండియాను ఎయమ్ఇ ఫౌండేషన్ వారు ఇలియా వారి సహకారంతో ప్రచురించుచున్నారు.

**చీఫ్ ఎడిటర్**

కెవియస్ ప్రసాద్

**మేనేజింగ్ ఎడిటర్**

టియమ్ రాధ

**అనువాదం**

సుగుణశ్రీ మద్దాల

**అనువాద సమన్వయం**

అరుణకుమార శివరాయ

**అడ్మినిస్ట్రేషన్**

రుక్మిణి జి జి

**డిజైన్ లేఔట్**

బేళూరు సుదర్శన

**అచ్చు ప్రతి దిద్దుబాటు**

సుగుణశ్రీ మద్దాల

**ముద్రణ**

స్పాన్ ప్రింట్, బెంగళూరు

**ఫోటో**

ఎఎంఇఎఫ్

## లీసా మేగజైన్

**ఇతర ఎడిషన్లు**

లాటిన్ అమెరికన్, వెస్ట్ ఆఫ్రికన్

బ్రెజిలియన్ మరియు చైనీస్ ఎడిషన్

## లీసా ఇండియా మేగజైన్

**ఇతర ప్రాంతీయ ఎడిషన్లు**

హిందీ, ఒరియా, తమిళ్ & కన్నడ



ఈ మేగజైన్ నందలి అంశముల సాధ్యమైనంత ఖచ్చితత్వాన్ని కలిగి వుండుటకు ఎడిటర్లు అన్ని జాగ్రత్తలను తీసుకోవడం జరిగినది. వ్యక్తిగతంగా వ్రాసిన ఆర్టికల్స్‌కు ఆ రచయితలే బాధ్యత వహించెదరు. ఈ మేగజైన్ లోని ఆర్టికల్స్ ను ఫోటో కాపి తీసి మిగతా వారికి ఇవ్వడాన్ని ఎడిటర్స్ ప్రోత్సహిస్తారు.



మిసెరియార్ వారి తోడ్పాటుతో, ఎ.ఎం.ఇ.ఎఫ్. వారిచే ప్రచురితం.


## లీసా LEISA

www.leisaindia.org

లీసా అంటే తక్కువ ఉత్పాదకాలను ఉపయోగించి చేసేటటువంటి సుస్థిర వ్యవసాయం. ఇది సామాజిక మరియు సాంకేతిక పరమైన విషయాలను జోడించి రైతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ తమ యొక్క ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచుకొనుట గురించి పనిచేస్తుంది. లీసా అనునది స్థానిక వనరులను మరియు సహజ ప్రక్రియలను సరియగు విధంగా ఉపయోగిస్తూ అవసరమైతేనే బాహ్య ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) ఉపయోగించుకొనుట గురించి తెలియజేస్తుంది. ఇది స్త్రీ పురుష రైతులు వారి విజ్ఞానం, నైపుణ్యం, విలువలు, సంస్కృతి మరియు సంస్థల ఆధారంగా సాధికారితను సాధించి భవిష్యత్‌ను నిర్మించుకొనుట కొరకు ఉపయోగపడుతుంది. అంతే కాక లీసా అనునది భాగస్వామ్య పద్ధతుల ద్వారా రైతుల మరియు ఇతరుల యొక్క సామర్ధ్యాలను పెంపొందించి, మారుతున్న అవసరాలు మరియు పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ వృద్ధిని సాధించుట లీసా లక్ష్యం. సాంప్రదాయ మరియు శాస్త్రీయ విజ్ఞాన పద్ధతులను జోడించి విధాన పరమైన నిర్ణయాలను ప్రభావితం చేసి తదుపరి అభివృద్ధికి సరియైన బాటను పరచడం ప్రధాన ఉద్దేశం. లీసా అనునది ఒక భావన, ఒక విధానము మరియు రాజకీయ సందేశము.

## ఎయమ్ఇ ఫౌండేషన్

www.amefound.org

ఎయమ్ఇ ఫౌండేషన్ దక్కన్ పీఠ భూమిలోని చిన్న, సన్నకారు రైతులతో కలిసి ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను రూపొందించి, విజ్ఞానాన్ని పెంపొందించి, శిక్షణను అందించి, వివిధ అభివృద్ధి సంస్థలను అనుసంధానించి, అనుభవాలను పంచుకుంటుంది.


**ధర్మకర్తలు**

చైర్మన్ : డా. ఆర్. ద్వారకీనాథ్

కోశాధికారి : శ్రీ ఎస్.ఎల్. శ్రీనివాస్

సభ్యులు : డా.విఠల్ రాజన్, డా.ఎం.మహదేవప్ప, డా.ఎన్.కె.సాంఘీ, డా.ఎన్.జి.హెగ్డే, డా.టి.ఎం.త్యాగరాజన్, ప్రొ.వి.వీరభద్రయ్య, శ్రీ చిరంజీవి సింగ్

కార్యనిర్వాహక సంచాలకులు : శ్రీ కె.వి.ఎస్. ప్రసాద్


## మిసెరియార్ MISEREOR

www.misereor.org

మిసెరియార్, అభివృద్ధి సహకారానికై 1958 లో స్థాపించబడిన జర్మన్ కాథోలిక్ బిషప్పుల సంస్థ. ఈ సంస్థ 50 ఏళ్ళకు పైగా ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తూఉన్నది. జాతి, మత, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా, అవసరంలో ఉన్న ఏ మనిషికైనా మిసెరియార్ సంస్థ తోడ్పాటు లభిస్తుంది.

పేద ప్రజలు, ప్రతికూల పరిస్థితులలోఉన్నవారు స్వయంగా చేపట్టే ప్రయత్నాలకు మిసెరియార్ సహాయపడుతుంది. మిసెరియార్ స్థానిక సంస్థలతో: చర్చికి సంబంధించిన సంస్థలతో, ప్రభుత్వేతర సంస్థలతో, సామాజిక ఉద్యమాలతో మరియు పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తుంది. లబ్ధిదారులతో కలిసి ఈ భాగస్వామ్య సంస్థలు స్థానిక అభివృద్ధి విధానాల రూపకల్పనకు, ప్రాజెక్టుల అమలుకు తోడ్పడతాయి. ఈ విధంగా మిసెరియార్ సంస్థ, తన భాగస్వామ్య సంస్థలతో కలిసి నిరంతరం మారుతున్న సవాళ్ళకు ప్రతిస్పందిస్తుంది.

**ప్రియ పాఠకులారా,**

ఈ జూన్ 2013 సంచికను మీ ముందుంచడం మాకెంతో సంతోషంగా ఉంది. ఈ సంచికలో సుస్థిర వ్యవసాయానికి తోడ్పడే చెట్లు, విత్తనాలు మరియు భూమి వంటి వనరులకు సంబంధించిన చొరవల గురించిన వ్యాసాలున్నాయి. రైతులు క్రమంగా చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో భూమి పరిరక్షణకు, ఆహారం మరియు వంట చెరకు, అదనపు ఆదాయం అందించడానికి, పంటలు పండనప్పుడు ఆదుకోవడానికీ చెట్లు ఎంతో అవసరం. రైతులు వారి పంట వ్యవస్థలలో చెట్ల పెంపకాన్ని చేర్చడం మనం ఎక్కువగా ఆదివాసీ ప్రాంతాలలో చూస్తూ ఉంటాము. మరి కొన్ని గిరిజన ప్రాంతాలలోని ప్రజలు సాంప్రదాయ విత్తనాలను పరిరక్షించడం ద్వారా వ్యవసాయ–జీవవైవిధ్యాన్ని పునరుద్ధరిస్తున్నారు.

ఆర్. డి. ఐ. సంస్థ మైక్రో ప్లాట్లను (చిన్న చిన్న స్థలాలు) ప్రవేశపెట్టి ఆంధ్ర ప్రదేశ్ లో దాదాపు 2.8 లక్షల మంది రైతులకు భూమిపై హక్కు కల్పించి వారి సుస్థిర జీవనానికి తోడ్పడింది.

ఈ సంచిక మీకు నచ్చుతుందని మేము ఆశిస్తున్నాము. ఈ వ్యాసాలపై మీ అమూల్యమైన అభిప్రాయాలను తెలుపగోరుతున్నాము. అందుకుగాను ఈ సంచికకు జత చేసిన సర్వే ఫారాన్ని ఉపయోగించగలరు. మీ అభిప్రాయాలను, భావనలను, ఆలోచనలను మాకు వెబ్ ద్వారా గానీ, జాబు ద్వారా కానీ,ఈ–మెయిల్ ద్వారా కానీ (leisaindia@yahoo.co.in) తెలియచెయ్యగలరు. మీ రైతు నేస్తాలెవరైనా ఈ పత్రిక చదవాలనుకుంటే దయచేసి వారి పూర్తి చిరునామా మాకు పంపితే మేము వారికి ఈ పత్రిక పంపించగలము.

– సంపాదకులు




**బహుళార్థక వృక్షాలతో భూమి సారవంతంగా పెంపొందించడం**

చేల గట్ల మీద, బంజరు భూముల్లోను చెట్లు నాటడం వలన అదనపు జీవ పదార్థం ఉత్పత్తి అవుతుంది. పంట వ్యవస్థలలో మెల్లమెల్లగా చెట్లను చేర్చడం ద్వారా చేతన సంస్థ ఉట్నూరు లోని ఆదివాసీ రైతుల జీవనోపాధులపై మంచి ప్రభావాన్ని చూపించింది. బాహ్య ఉత్పాదకాలు ఎక్కువగా అవసరంలేని ఇటువంటి ప్రమేయాలు అటు పర్యావరణపరంగాను, ఇటు ఆర్థికపరంగాను కూడా మేలైనవి.

■ ఎమ్. అశోక్ కుమార్ 4





**పశుగ్రాస నిధులుః మహిళలకు వెట్టిచాకిరీ నుండి విముక్తి**

పొలాలలో వేగంగా పెరిగి, అధిక దిగుబడులనిచ్చే బలవర్ధకమైన పశుగ్రాస జాతులను పెంచడం వలన మహిళలకు, దూరంగా ఉన్న అడవుల నుండి పశుగ్రాసం సేకరించే శ్రమ తగ్గడమే కాక, పతనమవుతున్న అడవులు కూడా సంరక్షింపబడతాయి. పశుగ్రాస నిధిని నెలకొల్పడం ద్వారా జి.బి. పంత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ అనే సంస్థ ఈ భావనను నిజం చేసింది.

■ శాలిని మిశ్రా, ఆర్.కె. మైఖురి మరియు దీపక్ ధ్యాని 7





**సాధికారికతా బీజాలు**

■ బిశ్వ మోహన్ 11

**జీవనోపాధులపై అభివృద్ధి ప్రభావం**

పట్టణాల అభివృద్ధి ఆ చుట్టు పక్కల ప్రాంతాలలోని వ్యవసాయం మీద, పశువుల మీద, అక్కడ నివశించే ప్రజల జీవనోపాధుల మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. పట్టణాల చుట్టుపక్కల ప్రాంతాలలో నివశించే పేద ప్రజల జీవనోపాధులపై ప్రతికూల ప్రభావం అంతగా పడకుండా ఉండాలంటే వారిని పట్టణాల అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములను చేయడం చాలా అవసరం.

■ బి. సురేష్ రెడ్డి మరియు టి. ప్రవీణ 14





**కొద్దిపాటి భూమితో ఎంతో మార్పు సాధ్యం**

■ టి. హేక్ మరియు గ్రెగరీ రేక్ 16

▬ ఎమ్. అశోక్ కుమార్

# బహుళార్ధక వృక్షాలతో భూమి సారవంతంగా పెంపొందించడం



చేల గట్ల మీద, బంజరు భూముల్లోను చెట్లు నాటడం వలన అదనపు జీవ పదార్ధం ఉత్పత్తి అవుతుంది. పంట వ్యవస్థలలో మెల్లమెల్లగా చెట్లను చేర్చడం ద్వారా చేతన సంస్థ ఉట్నూరు లోని ఆదివాసీ రైతుల జీవనోపాధులపై మంచి ప్రభావాన్ని చూపించింది. బాహ్య ఉత్పాదకాలు ఎక్కువగా అవసరంలేని ఇటువంటి ప్రమేయాలు అటు పర్యావరణపరంగాను, ఇటు ఆర్ధికపరంగాను కూడా మేలైనవి.

ఆంధ్ర ప్రదేశ్ లోని ఆదిలాబాద్ జిల్లాకి చెందిన ఉట్నూర్ ప్రాంతంలో ముఖ్యమైన ఆదివాసీ తెగ గోండ్లకు. వర్షాధారిత వారికి జీవనోపాధి. అనాదిగా వారు పత్తి, కంది, జొన్న, సోయా చిక్కుడు వంటి వర్షాధార పంటలను పండిస్తూ జీవనం సాగిస్తున్నారు.

ఈ ప్రాంతంలోని భూములు నిస్సారమైనవి. పైగా నీరు కూడా బాగా ఇంకించుకోవు. భూమి పొరలలోకి చొచ్చుకుపోవడం (ఇన్ఫిల్ట్రేషన్ – నీరు భూమి పైపొ రలోకి  ఇంకడం) మరియు జలగ్రహణం (పెర్కొలేషన్ – నీరు భూమిలోపలి పొరలకు చేరడం) యొక్క నిష్పత్తి కూడా చాలా తక్కువ. వివిధ లోతుల్లోంచి పోషకాలు పీల్చుకుంటాయి కాబట్టి కలుపు మొక్కలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ రైతులు ఆ కలుపు మొక్కలను అలా గట్ల మీద పడేయడం కానీ తగులబెట్టడం కానీ చేస్తారు. అంటే నిజానికి రైతులు పోషకాలను పొలం నుండి బయటకు పంపేస్తున్నారన్న మాట. వారి పొలాల్లో వేయడానికి వారి వద్ద తగినంత సేంద్రీయ ఎరువు లేకపోయినా , వారికి లభ్యమయ్యే సహజ వనరులతో కంపోస్టు ఎరువు తయారుచేసుకునే మార్గాలు వారికి తెలియవు. తరిగిపోతున్న పశువుల సంఖ్య, పశుగ్రాస కొరత ఈ రైతుల జీవనప్రమాణాలను మరింతగా దిగజారుస్తున్నాయి.

ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ ప్రజల  వ్యవసాయాధారిత జీవనోపాధులను మెరుగుపరచడానికి చేతన సంస్థ కృషి చేస్తోంది. అక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా, స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకునే సామాజిక–సాంకేతిక ప్రమేయాల ద్వారా ఉత్పాదకతను పెంచుకునే సమగ్ర విధానాన్ని అమలుచేసే ప్రక్రియ మొదలైంది. చిక్కుడు (లెగూం) జాతి చెట్లు మరియు అగ్రోఫారెస్ట్రీ (వ్యవసాయ అడవుల పెంపకం) కి పనికివచ్చే చెట్లు, బహుళ ఉపయోగాలున్న చెట్లు నాటించడం ఇటువంటి ప్రమేయాలలో ఒకటి.

భూమి సారం పెరిగి, పంట దిగుబడి పెరగడానికి చేలగట్ల మీద, బంజరు భూముల్లోను చెట్లను నాటడం చాలా ముఖ్యం. ఇటువంటి జోక్యాలలో బాహ్య ఉత్పాదకాల అవసరం తక్కువగా ఉంటుంది కాబట్టి ఇవి పర్యావరణపరంగానూ, ఆర్ధికపరంగానూ కూడా సురక్షితంగా, ఆచరణయోగ్యంగా ఉంటాయి. ఒక్క రకం చెట్టే ఆహారం మొదలుకుని, భూమి ఆరోగ్యం పెంపొందించడం వరకూ అనేక అవసరాలను తీర్చగలదు.

వివిధ ప్రయోజనాలను కలుగచేసే అనేక రకాల చెట్లు నాటేలా రైతులను ప్రోత్సహించడం జరిగింది. ఉదాహరణకి భూమిలో నత్రజనిని స్థిరీకరించడానికి సీమ తంగేడు (కాస్సియా సియామియా), అవిసె (సెస్బేనియం గ్రాండీఫ్లోరా);అదనపు జీవ పదార్ధాన్ని ఉత్పత్తి చెయ్యడానికి సీమ తంగేడు (కాస్సియా సియామియా), వేప, కానుగ; తినడానికి మామిడి, సీతాఫలం, పనస, పచ్చి మేతకు మరియు కలపకు అవిసె, సుబాబుల్, టేకు, మువ్వ మరియు కానుగ.

అదనపు జీవపదార్ధాన్ని ఉత్పత్తి చేసి, సేంద్రీయ ఎరువుగా తయారు చెయ్యడానికి దాదాపు 373 మంది రైతులు చెట్లను నాటారు. రైతులు వారి ఏకపంట వ్యవస్థను మిశ్రమ పంట

| పట్టిక: పొలంలో జీవద్రవ్య ఉత్పత్తి | | | |
|---|---|---|---|
| క్రమ సంఖ్య | జీవద్రవ్య మూలం | జీవద్రవ్య ఉత్పత్తి (కిలోలు/సంవత్సరానికి) | విశేషాంశాలు |
| 1 | పొలంలో ఉత్పత్తైన జీవద్రవ్యం | | |
| అ | చేలగట్ల మీద కంపోస్టు గుంటల చుట్టూ నాటిన సీమ కానుగ, సీమ తంగేడు (200/ఎకరానికి) | 6000 | 30 కిలోలు/మొక్కకి/నాటిన 5 వ సంవత్సరం నుండి (3 తడవలు కొమ్మలు కొట్టగా) |
| ఆ | చేలగట్ల మీద నాటిన జనుము | 728 | 1. 3 కిలోలు / చ. మీ. – ఒక ఎకరంలో చేలగట్ల మొత్తం విస్తీర్ణం 280 చ. మీ. (100 మీ. లీ 40 మీ.) మరియు 2 మీ. వెడల్పు గల చేలగట్లు |
| ఇ | పొలంలోని బంజరు భూమిలో వేప చెట్లు (కనీసం 3) | 900 | 300 కిలోలు / చెట్టుకి / సంవత్సరానికి ( 2 తడవలు కొమ్మలు కొట్టగా) |
| ఈ | పొలంలోని బంజరు భూమిలో కానుగ చెట్లు (కనీసం 3) | 900 | 300 కిలోలు / చెట్టుకి / సంవత్సరానికి ( 2 తడవలు కొమ్మలు కొట్టగా) |
| ఉ | కలుపు మొక్కలు | 800 | |
| ఊ | పంట వ్యర్థాలు | 1000 | |
| 1 | పొలంలో ఉత్పత్తి అయిన మొత్తం జీవద్రవ్యం (కిలోలలో) | 10328 | |
| 2 | పొలంలో కంపోస్టింగ్ తరువాత వచ్చిన మొత్తం ఎరువు (60%) | 6196.8 | |
| 3 | దిబ్బెరువు (ఇల్లు/గ్రామ స్థాయిలో) | 4000 | |
| 4 | వెర్మీకంపోస్టు (వానపాము ఎరువు) | 2000 | |

విధానానికి, మినుములు, పెసలు, అలసంద వంటి పంటలతో కలసిన అంతరపంట విధానానికి మార్చారు. వివిధ రకాల పంటల విత్తనాలు రైతులకు సకాలంలో అంద చేయ బడ్డాయి. వారికి వారే సేంద్రియ ఎరువును తయారు చేసుకునేలా రైతులను ప్రోత్సహించడం జరిగింది. ఒక్కో రైతుకు ఒక్కో కంపోస్టు గుంత ఉండేలా ప్రయత్నాలు సాగాయి.

భూసారాన్ని పెంచుకోవడానికి రైతులు అనేక చర్యలు చేపట్టారు. ఉదాహరణకి సమృద్ధిపరచిన (ఎన్రిచ్డ్) దిబ్బెరువు వెయ్యడం; సీజనుకు ముందు పచ్చి రొట్ట పైర్లను పెంచి భూమిలో దున్నడం; కలుపు మొక్కలతో సేంద్రియ ఎరువు తయారీ; ఇతర పంట వ్యర్థాలతో కూడా కంపోస్టు తయారీ; అంతరపంటలను భూమిలో కలియదున్నడం; చేల గట్ల మీద జనుము, ఎర్ర జీలుగ, నాటి జీవ పదార్థాన్ని వృద్ధి చెయ్యడం మరియు చేలగట్ల మీద సీమ కానుగ, సీమ తంగేడు చెట్లను నాటడం.

## ఫలితాలు

ఒక ఎకరంలో ఉత్పత్తయ్యే 8 టన్నుల జీవద్రవ్యంతో 60–72 కిలోల నత్రజని ఒక ఎకరం భూమిలో మంచి దిగుబడి సాధించడానికి ఈ నత్రజని సరిపోతుంది. (పట్టిక చూడండి) చేల గట్ల మీద ఎకరానికి 200 చొప్పున నాటిన సీమ కానుగ, సీమ తంగేడు చెట్లు, నాటిన అయిదవ సంవత్సరం నుండి చెట్టుకి 300 కిలోల చొప్పున జీవద్రవ్యాన్ని అందిస్తాయి. పొలంలో నాటిన కానుగ చెట్లు కూడా సంవత్సరానికి చెట్టుకి 300 కిలోల చొప్పున జీవద్రవ్య దిగుబడి ఇచ్చాయి.

అందుబాటులో ఉన్న వనరులతో భూసారాన్ని మెరుగుపరచడం, వర్షాధార ప్రాంతాలలో ఉత్పాదకతను పెంచడం, తక్కువ బాహ్య



▪ పొలంలో అదనపు జీవద్రవ్యాన్ని ఇచ్చే చెట్లు

ఉత్పాదకాలతో సుస్థిరమైన వర్షాధారిత సేద్యాన్ని చేపట్టవచ్చు. ఆహార భద్రతను కలిగించడం అన్న ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలు చాలావరకూ సాధించడం జరిగింది. ఈ లక్ష్య సాధనలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. అనేక లోటుపాట్లు ఉన్నాయి. ఈ లోటుపాట్లను సవరించు కుంటూ, అవరోధాలను దాటుకుంటూ ఈ కార్యక్రమం విజయం సాధించింది. ప్రస్తుతం 96 శాతం మంది ఆదివాసీ రైతులు ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. ప్రస్తుతం 96 శాతం మంది ఆదివాసీ



▪ **పూత దశలో ఉన్న పొలం**

రైతులు ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం అమలును పర్యవేక్షించడానికీ, మరికొంతమందికి త్రోవచూపించడానికీ కొంతమంది స్థానిక రైతులను ఎంపికచేసి శిక్షణ ఇవ్వడం జరిగింది. కొరకు అన్ని సంబంధిత శాఖలు, ఐ.టి.డి.ఎ. వంటి ఏజన్సీలతో ఈ కార్యక్రమం సమన్వయపరచబడింది. సుస్థిరత కోసం సామాజిక నిర్మాణాలు, వ్యవస్థ నిర్మాణం ఈ కార్యక్రమంలో స్వతస్సిద్ధంగా చొప్పించబడ్డాయి.

ఈ వ్యూహం పట్ల రైతులకూ, కొంతమంది సిబ్బందికీ మొదట్లో కొన్ని అపోహలు ఉన్నా కొన్నాళ్ళకి కేవలం రైతుల పోలాలలోనే కాక, రైతులు మరియు సిబ్బంది యొక్క అభిప్రాయాలలో కూడా ఈ కార్యక్రమం గణనీయమైన మార్పును తీసుకువచ్చింది. పంట వ్యవస్థలలో చేసే చిన్న మార్పులు జీవనోపాదులపై అనుకూల ప్రభావాన్ని ఎలా చూపించగలదో అన్న విషయాన్ని సంస్థ సిబ్బంది మరియు రైతులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాబట్టి భవిష్యత్తులో కూడా ఉట్నూరు లోని రైతులు ఈ సుస్థిరమైన పద్ధతులనే పాటిస్తారని అనుకుందాం.

**M. Ashok Kumar**
Chetna Organic
No: 12-13-677/66, plot no:187,
Sree Sai Durga Niwas, Street No 1,
Tarnaka, Hyderabad-17.
E-mail: ashokmahavadi@yahoo.com

**ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుట 13, సంచిక 2, జూన్ 2011**

▬ శాలిని మిశ్రా, ఆర్.కె. మైఖురి మరియు దీపక్ ధ్యాని

# పశుగ్రాస నిధులుః మహిళలకు వెట్టిచాకిరీ నుండి విముక్తి



పొలాలలో వేగంగా పెరిగి, అధిక దిగుబడులనిచ్చే బలవర్ధకమైన పశుగ్రాస జాతులను పెంచడం వలన మహిళలకు, దూరంగా ఉన్న అడవుల నుండి పశుగ్రాసం సేకరించే శ్రమ తగ్గడమే కాక, పతనమవుతున్న అడవులు కూడా సంరక్షింపబడతాయి. పశుగ్రాస నిధిని నెలకొల్పడం ద్వారా జి.బి. పంత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ అనే సంస్థ ఈ భావనను నిజం చేసింది.

ఉత్తర్ ఖాండ్ రాష్ట్రం, ఛమౌలి ? రుద్రప్రయాగ జిల్లాలలోని కేదార్ నాథ్ వైల్డ్ లైఫ్ డివిజన్ కి చెందిన మైఖండా గ్రామంలో స్థానిక ఘర్వాలి తెగకు చెందిన అనేకమంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ లోయ ప్రాంతపు ప్రజలకు వ్యవసాయం, పశుపోషణ మరియు పర్యాటక సంబంధిత పనులు ప్రధాన జీవనోపాధి మార్గాలు.

ఇతర పర్వత ప్రాంతాలలో లాగే పశుపోషణ ఇక్కడ సామాజిక జీవనంలో విడదీయలేయని భాగం. ఒక్కో కుటుంబం 5?8 నరకు స్థానిక జాతి పశువులను ? ఆవు, ఎడ్ల జత, గేదె, గుర్రం లేదా కంచర గాడిద కలిగి ఉంటుంది. ఈ జంతువులను వీరు సాంప్రదాయ పద్ధతిలో పోషిస్తూ ఉంటారు. కొన్ని కుటుంబాల వారు గొర్రెలు, మేకలు కూడా కాచుకుంటూ ఉంటారు. కానీ గత కొన్ని దశాబ్దాలుగా అటువంటి కుటుంబాల సంఖ్య 20 నుండి 4 ? 5 కు పడిపోయింది. గర్వాల్ లోని కొండ ప్రాంతాలలో, పచ్చిక బయళ్లలో పశువులు యధేశ్చగా మేయడంపై నిషేధం విధింపబడడమే ఇందుకు కారణం.

వ్యవసాయ భూమిలో పండే పశుగ్రాసం పశువులను ఆరోగ్యవంతంగా పోషించడానికి సరిపోదు. కాబట్టి స్థానిక ప్రజలు పశుగ్రాసం కోసం ఎగువ కేదార్వాలి ప్రాంతపు అడవులపై ఆధారపడతారు. సాంప్రదాయ పంటలు, పంట వ్యవస్థలు వదిలిపెట్టి ఇక్కడ వారు అధిక విస్తీర్ణంలో బంగాళదుంప మరియు రాజ్మా చిక్కుడు పంటలను సాగు చేయడం మొదలుపెట్టారు. అందువలన దిబ్బెరువు తయారీ కొరకు ఆడవిలోని ఆకులు, అలాల వినియోగం అధికమైంది.

ఎక్కువ శాతం (62%) పచ్చిమేత అడువులలోని చెట్లు, పొదలు, ఆకులు, నేల మీద పెరిగే చిన్న చిన్న మొక్కల నుండి లభిస్తుంది. తక్కిన పచ్చిమేత (37%) వ్యవసాయ అటవీ వ్యవస్థల నుండి మైదాన ప్రాంతాలలోని పచ్చికబయళ్ల నుండి, నిస్సారమైన భూముల నుండి, కొండ ప్రాంతాలలోని పచ్చికబయళ్ల నుండి మరియు పంట వ్యర్థాల నుండి లభిస్తుంది. ఎన్నో జాతుల చెట్ల ఆకులు, రెమ్మలూ, అడవులలో భూమిమీద పేరుకునే ఆకులు మరియు వ్యవసాయ ఉప ఉత్పత్తులు కూడా పశువుల మేతగా ఉపయోగపడతాయి.

గతంలో పశువుల ఉమ్మడి భూములలోని అడవులలో మేతకు వదలడం జరిగేది. పశువులు వాటి ఆహారాన్ని అవే వెతుక్కునేవి. పాలు పితికే సమయంలోనూ, క్రూర మృగాల నుండి రక్షణ కల్పించే సమయాలలో మాత్రమే ఒకచోట చేర్చబడేవి. ఇప్పటి పరిస్థితులలో సాధారణంగా ఆవులను, ఎడ్లను కొట్టంలో కట్టే మేపుతున్నారు. కానీ గేదెలు, గొర్రెలు, మేకలను సమీప అడవులలోనూ, కొండలలోనూ మరియు ?ఖరఖ్? లు లేదా పచ్చికబయళ్లలోనూ, మేతకు వదిలిపెట్టడం జరుగుతోంది. కొట్టంలో పశువులను కట్టి మేపడం వలన పచ్చిమేత ఆవసరం చాలా పెరిగింది. ఈ కారణంగా మహిళల పనిభారం కూడ పెరిగింది.

శీతాకాలంలో హిమాలయ ప్రాంతంలో ఎత్తుగా ఉన్న ప్రదేశాలలో పచ్చిమేత దొరకక ఇక్కడి మహిళలు చాలా ఇబ్బంది పడతారు. కొండ ప్రాంతాలలో పచ్చి మేత సేకరణ ఎక్కువగా మహిళలే

చేపడుతూ ఉంటారు. మహిళలు వారి శ్రమలో అత్యధిక భాగం పచ్చిమేత సేకరణకే ధారపోస్తూ ఉంటారు. కేదార్వాలి పైతట్టు గ్రామాలలో పచ్చిమేత సేకరణ దాదాపు ప్రతి కుటుంబం తప్పనిసరిగా, తరచుగా చేసే పని. ఇంచుమించు ప్రతి కుటుంబం నండి ఒక మహిళ పచ్చిమేత మరియు ఇతర అటవీ ఉత్పత్తుల సేకరణకు రోజుకి రెండు సార్లు అడవికే వెడుతుంది. పచ్చిమేత కోసుకురావడానికి మహిళలు కనీసం 1?2.5 కి.మీ. నడుస్తారు. అదే శీతాకాలంలో అయితే 3–4 కి.మీ.నరకూ నడవవలసి ఉంటుంది. శీతాకాలంలో స్త్రీలు వేకువ ఝామునే ఇంటివద్ద బయలుదేరి, కొండలు, గుట్టలు ఎక్కుకుంటూ వెళ్లి, ఎండుగడ్డి సేకరించి, వీపు మీద 50 ?65 కిలోల బరువును మోసుకుంటూ మధ్యాహ్న సమాయనికి ఇల్లు చేరుకుంటారు.

## పశుగ్రాస నిధి నమూనా

ఈ ప్రాంతంలో పశుగ్రాస కొరతను తీర్చి, మహిళలకు శ్రమ తగ్గించడానికి జి.బి. పంత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ అన్న సంస్థ ఒక పశుగ్రాస నిధిని ఏర్పాటు చేసే ప్రయత్నం చేసింది. సహిళలు పచ్చిమేత సేకరణ కోసం వెచ్చించే సమయాన్ని, ప్రయాణించే దూరాన్నీ తగ్గించి మహిళల శ్రమను తగ్గించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. మెరుగైన మేత పద్ధతులను గురించి , పశువుల ఆరోగ్యం గురించి వారికి అవగాహన కల్పించి, పశుగ్రాసం యొక్క నాణ్యతను పెంచడం ద్వారా పాలు, మాంసం యొక్క దిగుబడిని, నాణ్యతను పెంచడానికి కూడా ఈ కార్యక్రమం ఉద్దేశింపబడింది. ఈ పశుగ్రాస నిధి కార్యక్రమం 2009 మార్చిలో మొదలైంది. భారత ప్రభుత్వం డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు వారి సైన్స్ అండ్ సొసైటీ పథకం క్రింద ఈ కార్యక్రమానికి ఆర్థిక తోడ్పాటునందించారు.

## పశుగ్రాస నిధి ఏర్పాటు

వేగంగా పెరిగి, అధిక జీవద్రవ్యాన్ని ఉత్పత్తి చేసే బలవర్ధకమైన పశుగ్రాస జాతులలో ప్రయోగాత్మక పశుగ్రాస నిధిని నెలకొల్పడానికై ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఈ పశుగ్రాస నిధిలో స్థానిక పశుగ్రాస జాతులలోబాటు ఇతర ప్రాంతాల నుండి తెచ్చి ఇక్కడ ప్రవేశపెట్టే పశుగ్రాస జాతులు కూడా ఉంటాయి. వారి అవసరాన్ని బట్టి, పాల ఉత్పత్తికి, పోషక విలువల గురించి వారికున్న పరిజ్ఞానాన్ని బట్టి అక్కడి ప్రజలు స్థానిక పశుగ్రాస జాతులను ఎంచుకున్నారు. కేదార్ నాథ్ అడవులలో మేము జరిపిన ఆరేళ్ల అధ్యయనం వలన స్థానిక పశుగ్రాస జాతులలో ఏవి మేలైనవో మేము గుర్తించగలిగాము. పశుగ్రాస నిపుణులతో జరిపిన సంప్రదింపుల ఆధారంగా మరియు ఈ సందర్భానికి తగిన జాతులపై మేము జరిపిన పరిశోధన ఆధారంగా ఇతర ప్రాంతాలకు చెందిన జాతులను ఎంపిక చేయడం జరిగింది.

చేలగట్ల మీద, పెరటి తోటల్లోనూ అధిక జీవద్రవ్యాన్నీ ఉత్పత్తి చేసే పశుగ్రాస జాతుల పెంపకంలో మహిళలకు శిక్షణనిచ్చారు. శాస్త్రీయ పద్ధతులలో గాలీ, వెలుతురూ ధారాళంగా ప్రసరించే విధంగా తక్కువ ఖర్చుతో మేత, నీరు పెట్టే ఏర్పాటు ఉన్న పశువుల కొట్టాలు, షెడ్లు స్థానికంగా లభ్యమయ్యే సరుకులతో ఎలా నిర్మించుకోవాలో పశువుల సొంతదారులకు, రైతులకు నేర్పించారు.

మొక్కలు నాటే పని, ఈ కార్యక్రమంలో సంవత్సరంలో రెండుసార్లు చేపట్టారు. ఒకసారి ఋతుపవనాల సమయంలో, మరొకసారి వసంత ఋతువులో. ఈ విధంగా చేయడం వలన మొక్కల పెరుగుదలకు అనువైన ఉష్ణోగ్రత లభిస్తుంది. స్థానిక పశుగ్రాస జాతులు (చెట్లు, పొదలు, గడ్డి) మరియు ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన పశుగ్రాస జాతులతో పశుగ్రాస నిధి మొదలైంది. ఈ నిధిలో పెంచిన స్థానిక గడ్డి జాతులుః రింగల్ బ్యాంబూ (పొట్టిగా పెరిగే ఒక రకం వెదురు ? శాస్త్రీయ నామాలుః చిమ్నా బంబూసా పల్కాటా, థమ్నోకలామస్ స్పాథిఫ్లోరస్, ఆరండినేరియా జాతులు) స్థానిక వృక్ష జాతులుః ఆల్నస్ నేపాలెన్సిస్, క్వెర్కస్ గ్లాకా, క్వెర్కస్ ల్యూకోట్రైకోఫోరా, ఫైకస్ నెమొరాలిస్, ఫైకస్ అరిక్యులేటా, డిట్రెజియాసియా సాల్సిఫోలియో, ఫైకస్ సబ్ ఇన్సిసా; ప్రవేశిత వృక్ష జాతులు ? సెల్టిస్ ఆస్ట్రాలిస్, మోరస్ అల్బా మరియు దేవకాంచనం; ప్రవేశిత గడ్డి జాతులుః పెన్నిసెటం సర్పూరియం (నేపియర్ గడ్డి), జాయింట్ స్టార్, కాక్స్ ఫుట్ వంటివి. ఈ విధంగా పశువుల కొరకు పోషక విలువలున్న పశుగ్రాసం పెంచడంతో బాటు జీవవైవిధ్య పరిరక్షణ మీద కూడా దృష్టి పెట్టడం జరిగింది.

క్వెర్కస్ గ్లాకా మరియు క్వెర్కస్ ల్యూకోట్రైకోఫోరా మొక్కలలో 80% మొక్కలు బతికాయి. డెండ్రోకలామస్, సెల్టిస్ ఆస్ట్రాలిస్ మరియు దేవకాంచనం మొక్కలలో ఎక్కువ శాతం మొక్కలు బతకలేదు. అధిక జీవద్రవ్య ఉత్పత్తితో, వేగంగా పెరిగే పశుగ్రాస వృక్షాలు మరియు మోరస్ అల్బా మరియు పెన్నిసెటం సర్పూరియం (హైబ్రిడ్ నేపియర్ 2) వంటి పశుగ్రాస జాతుల పెపకం (నాటడం, కోత కొయ్యడం మరియు వృద్ధి చెయ్యడం) పై పొలంలోనే శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ఫలితాలు చాలా ఆశాజనకంగా ఉన్నాయి. సంవత్సరం చివరికి 65 మంది మహిళలు నేపియర్ గడ్డిని 8 సార్లు కోసి వారి పశువులను మేపారు. అందువలన ఈ కార్యక్రమం యొక్క మొదటి దశలో 65 మంది మహిళలు నెలలో 6–8 రోజులు పచ్చిమేత సేకరణకు అడవులకు వెళ్లే అవసరం లేకపోయింది. అంతేకాక, పాల దిగుబడి పెరిగినట్లు కూడా తెలిసింది.

పశుగ్రాస నిధి నమూనాలో పాల్గొనడంతో పాటు ఈ మహిళలు ఎక్కువ జీవద్రవ్యాన్నిచ్చే పశుగ్రాస గడ్డి జాతులు, పొదల జాతులను పొలం గట్టమీద, పెరటితోటలలో, గట్ల మీద నాటడం మొదలు పెట్టారు. 2010లో 60 మంది మహిళలు వారి పొలంలో నేపియర్ గడ్డిని నాటి, మూడు సార్లు కోల కోసారు.

పశుగ్రాస నిధి సమీపంలోనే ఒక పశుగ్రాస నర్సరీ కూడా ఏర్పాటు చేయబడింది. ఈ నర్సరీలో ఒక పాలీ హౌస్, ఒక నెట్ హౌస్ మరియు ఒక వాన నీటి సంరక్షణాస్థలం ఏర్పాటు చేయబడ్డాయి. ఈ నర్సరీలో వివిధ పశుగ్రాస జాతుల ఉత్పత్తి గురించిన ప్రయోగాలతో బాటూ వివిధ వృక్ష మరియు గడ్డి జాతి పశుగ్రాసాలను అధిక సంఖ్యలో ఉత్పత్తి చేయడం జరుగుతుంది. పశుగ్రాస నిధి నమూనా ఉన్న స్థలం చుట్టూ వాన నీటి సంరక్షణ కొరకు కందకాలు తవ్వబడ్డాయి. వేగంగా పెరిగే పశుగ్రాస మొక్కల విత్తనాలు, నారు ఆప్రాంత ప్రజలకు నామమాత్రపు ధరలకే అందజేసారు. నిరుపేదలకు ఉచితంగానే ఇచ్చారు. 2012 నుండి పశుగ్రాస మొక్కల నారును పశుగ్రాస ఉత్పత్తిని సమీపాన ఉన్న గౌరికుండ్ మార్కెట్లో బరువులు మోసే జంతువులకు గ్రాసంగా అమ్మే ఆలోచన ఉంది. ఇలా అమ్మడం వలన మహిళలు కొంత అదనపు ఆదాయాన్ని సమకూర్చుకో గలుగుతారు.

ఫైకస్ నెమొరాలిస్, ఫైకస్ ఆరిక్యులేటా మరియు డిబ్రేజియాసియా, సాల్సిఫోలియా వంటి అంతగా ప్రాచుర్యంలో లేని కాని ఎంతో




▪ **పశుగ్రాస సమస్యను, పరిష్కారాలను చర్చించడానికి ఒకచోట చేరిన మహిళలు**

ప్రాముఖ్యత గల ఎగువ హిమాలయాల లోని పశుగ్రాస వృక్ష జాతులను ఈ పశుగ్రాస నర్సరీలో శాఖాపరంగా ప్రవర్ధనం చేసి అధిక సంఖ్యలో వృద్ధి చేసారు. ఫైకస్ ఆరిక్యులేటా మరియు డిబ్రేజియాసియా, సాల్సీఫోలియా మంచి ఫలితాలను ఇచ్చాయి. ఈ జాతి మొక్కలను ఒక్కొక్కటి 200 మొక్కల చొప్పును పశుగ్రాస నిధిలో నాటారు.

## మహిళా మంగళ దళాలు

ఇక్కడి ఆర్ధిక వ్యవస్థకు గిరి మహిళలు వెన్నెముక లాంటి వారు. వారు ఎక్కువగా అటవీ ఉత్పత్తుల సేకరణలో, అటవీ వనరుల సంరక్షణలో నిమగ్నమై ఉంటారు. మహిళా మంగళ దళ్ (ఎమ్.ఎమ్.డి.) అనే సంఘాల ద్వారా వీరు అటవీ వనరుల నిర్వహణలో క్రియాశీలకమైన పాత్ర పోషిస్తారు.

కొండ ప్రాంతాలలో కట్టెలు కొట్టుకురావడం, గడ్డి కోసుకోవడం, నీళ్ళు మోసుకుని రావడం వంటి పనులు సర్వసాధారణంగా మహిళలే చేస్తారు కాబట్టి, వారి గ్రామాలలోని అడవులను వారు సమర్ధవంతంగా నిర్వహించుకునే వీలు చిక్కింది. గర్వాల్ లోని దాదాపు అన్ని గ్రామాలలోనూ మహిళా మంగళ దళాలు క్రియాశీలకంగా పని చేస్తున్నాయి. గ్రామంలోని అన్ని కుటుంబాల వారూ ఈ మహిళా మంగళ దళంలో సభ్యులుగా ఉంటారు. సాధారణంగా ఎవరైనా పెద్ద వయస్సు గల మహిళ ఈ సంఘానికి పెద్దగా వ్యవహరిస్తారు

మహిళా మంగళ దళం సభ్యులు క్రమం తప్పక సమావేశాలకు హాజరవుతారు. వారు అడవులకు కావలి కాసి, ఎవరైనా అడవిలోకి అక్రమంగా ప్రవేశిస్తే వారికి జరిమానా విధిస్తారు. అలా జరిమానా రూపంలో పోగైన డబ్బును అటవీ నిధిగా ఉపయోగిస్తారు. అడవులలో ఎప్పుడు గడ్డి కోసుకోవచ్చు, ఆకులు ఎప్పుడు ఏరుకోవచ్చు, కట్టెలు ఎప్పుడు కొట్టుకోవచ్చు, వాటికి నియమాలు ఏమిటి, ఆ నియమాలను ఉల్లంఘిస్తే విధించే జరిమానాలు ఏమిటి అన్ని విషయాలను గురించిన నిర్ణయాలు మంగళ దళం సంఘాలు తీసుకుని వన పంచాయిత్ సర్పంచ్ కి తెలియజేస్తారు. అడవుల వినియోగంపై మహిళలు నియంత్రణ కలిగి ఉండడం వలన అటవీ ఉత్పత్తుల సేకరణ సమయం, వ్యవసాయ పనులు అధికంగా ఉండే సమయం ఒకటి కాకుండా చూసుకోగలరు. వర్షాకాల సమయంలో పెట్టిన రాగిపైరు కోతలు అక్టోబరు నెలలో పూర్తి కాగానే, గ్రామానికి అతిచేరువలో ఉన్న

అడవిలో గడ్డి కోసుకోవడానికి అనుమతి ఇస్తారు. ఇలా కొన్ని నిర్ణీత సమయాలలో మాత్రమే గడ్డి కోయడానికి అనుమతి ఇవ్వడం వలన అటవీ వనరులు సుస్థిరంగా వినియోగంచుకోవడం కుదురుతుంది. అడవులు పునరుద్ధరింపబడతాయి.

### అడవులలోని భూతలం నుండి పోషకాలు కొట్టుకుపోకుండా ఉంటాయి

ప్రతి సంవత్సరం లేదా ప్రతి సీజన్ లో అడవిలో ఒకటి, రెండు ప్రాంతాలలో మాత్రమే వనరుల వినియోగానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా అడవుల యొక్క ?వినియోగ స్థాయి? అడవుల యొక్క ?క్యారీయింగ్ కెపాసిటీ? (నిభాయించుకునే శక్తి) ని దాటిపోకుండా ఉంటుంది. అడవిలో మిగతా భాగాలను రానున్న మూడు, నాలుగు సంవత్సరాలకు దాచి పెడతారు. ఈ సమయంలో అవి కోలుకోగలుగుతాయి.

ప్రస్తుతం పశుగ్రాస నిధిని మహిళా మంగళ దళ సభ్యుల క్రియాశీలకమైన తోడ్పాటుతో జి.బి.పంత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ సంస్థ నిర్వహిస్తోంది. పశుగ్రాస నిధి యొక్క సమావేశాలలోని, చౌరవలలోని మహిళా మంగళ దళం సభ్యులు, పెద్దలు పాల్గొంటారు. ఎమ్.ఎమ్.డి. సభ్యులతో సంప్రదించాకే పశుగ్రాస నిధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోబడతాయి. ఒక మూడేళ్లలో పశుగ్రాస నిధి నిర్వహణా భారమంతా ఎమ్.ఎమ్.డి. ల పైన ఉంటుంది.

### భవిష్యత్ కార్యక్రమాలు

మొక్కలు నాటడం, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి సామర్థ్యాల పెంపుదల కార్యక్రమాలలో క్రియా శీలకంగా పాల్గొని ఆ గ్రామంలోని మహిళలు, పురుషలు పశుగ్రాస నిధి నెలకొల్పడానికి ఎంతో తోడ్పడ్డారు. ఆ చుట్టుపక్కల గ్రామాలలోని మహిళలు కూడా ఈ సమావేశాలలో, శిక్షణా కార్యక్రమాలలో పాల్గొన్నారు. లభ్యమవుతున్న పశుగ్రాసాన్ని సమర్ధవంతంగా నిర్వహించుకోవడం, మిగులు పశుగ్రాసాన్ని నిలువచేసు కోవడం, అంతకన్నా ముఖ్యంగా అటవీ వనరుల పరిరక్షణ యొక్క ఆవశ్యకత వంటి విషయాలపై ఈ పధకం చైతన్యం కలిగించింది. అంతే కాక, ఈ పధకం మహిళలకు అడవులకు వెళ్లి గడ్డి తెచ్చుకునే శ్రమను తప్పించింది. ఈ పశుగ్రాస నిధి పధకాన్ని ఆ చుట్టుపక్కల గ్రామాలలోని మరో 250 మంది మహిళలకు విస్తరించే ఆలోచన ఉంది. ఇతర ప్రాంతాలలో నెలకొల్పడానికి అనుసరణకు ఈ పశుగ్రాస నిధి నమూనా సిద్ధంగా ఉంది. అప్పుడే ఈ నమూనాను ఎగువ ప్రాంతంలోని త్రియుగినారాయణ్ అనే గ్రామంలో ప్రాథమిక స్థాయిలో అమలుచేయడం జరిగింది.

**Shalini Dhyani**
E-mail: shalini3006@gmail.com

**R K Maikhuri**
E-mail: rkmaikhuri@rediffmail.com

**Deepak Dhyani**
E-mail: drddhyani@gmail.com
G.B. Pant Institute of Himalayan Environment and Development,
Garhwal Unit, P.O. Box 92,
Srinagar (Garhwal) 246 174, India.

**ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటు 13, సంచిక 2, జూన్ 2011**


# www.leisaindia.org

A website for learning and sharing experiences on LEISA practices.

## Main features

- Space to share your LEISA experience
- A source for LEISA practices followed by farmers
- An archive of LEISA India magazines - English edition and regional editions (Tamil, Kannada, Hindi, Oriya and Telugu)
- Photos and videos on LEISA practices
- Interesting cases of people following LEISA practices



▬ బిశ్వ మోహన్

# సాధికారికతా బీజాలు

**జీవవైవిధ్యాన్ని, స్థానిక సాంప్రదాయ ఆహార ఉత్పత్తి వ్యవస్థలను తిరిగి సాధించడానికి భారత దేశంలోని ఆదివాసీ తెగలు సమిష్టిగా కృషి చేస్తున్నారు. ప్రజా సంస్థలు, రైతులను స్థానిక విజ్ఞానానికి నిధులుగా గుర్తించి, సుస్థిరాభివృద్ధికి తోడ్పడే పద్ధతులను వ్యాపింప చేస్తున్నాయి. ప్రజలు నాయకత్వం వహించినటువంటి అభివృద్ధికి తోడ్పడిన ఒరిస్సా సంస్థ ఆ విజయాన్ని విజ్ఞానం పంచుకోవడానికి కలుగజేసిన అనేక అవకాశాలకు, తోటివారు కలిసి మాట్లాడుకోవడానికి, మిసిరియార్ సంస్థ అందించిన అనుకూలమైన తోడ్పాటుకి ఆపాదించింది.**



ఒరిస్సా రాష్ట్రంలోని మల్కన్ గిరి, కంధమల్ జిల్లాలలో నివసించే ఆదివాసి ప్రజలు వారి ఆవసరాలకి చాలా వరకూ అడవిపైనే ఆధారపడతారు. ఈ ప్రాంతపు అడవులలోని జీవవైవిధ్యం, పుష్కలమైన సహజ వనరులు ఈ నాటికి స్థానిక ప్రజలకు జీవనోపాధిని కల్పిస్తున్నాయి. కానీ, ఇటీవలి సంవత్సరాలలో ప్రభుత్వ ఆంక్షల కారణంగా స్థానిక ప్రజలకు అటవీ వనరులు గతంలో ఉన్నంత విరివిగా అందుబాటులో లేవు.

అంతేకాక, బంగ్లాదేశ్ నుండి వచ్చిన కాందిశీకులకు ఆవాసాలు ఏర్పరచడానికి ప్రభుత్వం అడవులలో కొంత భాగాన్ని ఖాళీ చేయవలసి వచ్చింది. ఇలా బయట నుండి వచ్చి ఇక్కడ నివాసం ఏర్పరచుకున్న వారు వ్యవసాయాన్ని వేరే ధృక్పధంతో చూశారు. వారి ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ ఉండడం ఈ ప్రాంతంలో ఆదివాసి రైతుల పంట వ్యవస్థలను కూడా ప్రభావితం చేసింది. క్రమంగా చిరుధాన్యాలు ప్రధానంగా కలిగి, దాదాపు ఇరవై దాకా ఆహారపంటలు కల మిశ్రమ పంట వ్యవస్థలు వదిలిపెట్టి రైతులు వరి పంటకు మారి పోయారు. ఈ పద్ధతులన్నీ ఆహారపు అందుబాటుపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి.



▪ **రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసి మహిళ**

1987 నాటి నుండి ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ అండ్ ఇంటిగ్రేటెడ్ సోషల్ సర్వీస్ యాక్టివిటీస్ (ఒరిస్సా) సంస్థ కంధమల్, మల్కన్ గిరి జిల్లాలలోనూ, గంజాం, ఖుర్దా మరియు కటక్ జిల్లాలలో మారుమూల ప్రాంతాల లోను, మొత్తం దాదాపు 200 గ్రామాలలోని ఆదివాసి తెగలతో కలిసి పనిచేస్తోంది. . బలహీన వర్గాల ప్రజలకు సాధికారికతను చేకూర్చడం అంటే ? ఆదివాసీలు, దళితులూ, మహిళలు, పిల్లలు మరియు ఇతర బలహీన వర్గాల ప్రజలకు వారి ఆరోగ్యం, విద్య మరియు జీవనోపాధికి సంబంధించిన హక్కులు కలిగి ఉండేలా చేయ్యడం ఈ సంస్థ యొక్క ముఖ్యోద్దేశ్యం.

కాలక్రమేణా అడవులను కార్పోరేట్ సంస్థలు ఆక్రమించుకోవడం, సాంప్రదాయ సంస్థలను ఒక పద్ధతి ప్రకారం అణిచివేయడం, పాలనా సంస్థలలో పెద్దయెత్తున సాగే అవినీతి స్థానిక ప్రజల జీవనోపాధులను ఎంతగానో దెబ్బ తీశాయి. ఈ పరిస్థితిలో ఒరిస్సా సంస్థ తన ప్రయత్నాలను స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశలో సాగించింది. ఈ సంస్థల ద్వారా స్థానిక సాంప్రదాయ విజ్ఞానాన్ని, ఆచరణ పద్ధతులనూ ప్రోత్సహించే వాటికి సక్రమతను చేకూర్చనుంది.

## స్థానిక పరిజ్ఞాన వ్యవస్థల ఆధారంగా అభివృద్ధి

స్థానిక ప్రజలకు సాధికారితను చేకూర్చాలన్న స్పష్టమైన లక్ష్యంతో మేము మా కృషిని మొదలుపెట్టినా, మా కృషి సత్ఫలితాలనే ఇచ్చినా, కొన్ని సంవత్సరాల తరువాత గమనించి చూసుకుంటే మేము ఆదిలో అనుకున్న మార్గంలో వెళ్లడం లేదని అనిపించింది. 2003 లో మేము స్థానిక సాంప్రదాయక సంస్థలను పటిష్టపరచవలసిన అవసరం ఉందని తెలుసుకున్నాము. ఇందు కొరకు మేము ఈ సంస్థలను సేవలతో అనసంధానం చేసి వారికి రావలసివున్న సామగ్రి, సేవలు వారు అందుకోవడానికి తోడ్పడ్డాము. అంతేకాక, మహిళలను స్వయం సహాయక బృందాలుగా ఏర్పరచి వారిని వివిధ ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేశాము. అయితే, ప్రజల జ్ఞానం, బలం ఆధారంగా వారికే ?సాధికారత? చేకూర్చడం మాత్రం చేయలేదు. అక్కడి ప్రజలు సుస్థిర వ్యవసాయం చేపట్టేలా చేసే ప్రయత్నంలో మేము పరిశోధనా దృష్టితో వ్యవహరించలేదు. ఉదాహరణకి మాకు వారి పొలాలలో కనిపించిన పరిస్థితిని మేము పరిగణనలోకి తీసుకోలేదు. వారికి ఏది మంచిది అని మేము అనుకున్నామో దానినే మేము ప్రవేశపెట్టే ప్రయత్నం చేశాము కానీ వారి ఆవసరాలేమిటో, వారి ప్రాధాన్యతలేమిటో అన్న సంగతి మేము గుర్తించలేదని తెలుసుకున్నాము. ఒక సంస్థగా ఒరిస్సా ప్రభుత్వ చొరవలనే కాస్త అటూ ఇటుగా మరికొన్ని ప్రత్యామ్నాయాలతో అమలు చేస్తున్నట్లు అనిపించసాగింది.

2006లో మేము పునరాలోచన ప్రక్రియ మొదలుపెట్టాము. ఈ పరిశీలన మా ధృక్పధాన్ని మార్చగలిగిందని ఆశించాము.

ఆహార అధిపత్యం, పాలనా హక్కులు సమకూర్చుకోవడంలో స్థానిక ప్రజలకు మేము తోడ్పడాలంటే మా ధృక్పధంలో ఈ మార్పు అవసరం. అందుకని మేము స్థానిక ప్రజల ధృక్పధాల మీద వారి అవసరాల మీద దృష్టి పెట్టడం మొదలుపెట్టాము. వారితో ఈ విషయాలు చర్చించినప్పుడు మేము సాంప్రదాయ విత్తనాల ప్రాముఖ్యతను గురించి తెలుసుకున్నాము. గింజలు, ధాన్యాలు వంటివి ఎక్కువగా మహిళలే నిర్వహిస్తూ ఉండడంతో కుటుంబానికి ఆహార భధ్రత కల్పించే బాధ్యత వారే ప్రత్యక్షంగా తీసుకోవలసి ఉంటుంది. రైతులందరూ కలిసి ఒక బలమైన కూటమిగా ఏర్పడాలన్నది చాలా మంది అభిప్రాయం. వారి హక్కులను గుర్తించే చర్చావేదికలు, సంస్థలను ప్రోత్సహించవలసిన అవసరం కూడా ఉందని వారు అంటారు.

ఈ అంశాలన్నీ 2007లో ఒరిస్సాలోని జషిపూర్ లో జరిగిన సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ చర్చల ఆధారంగా మేము ప్రజలే నాయకత్వం వహించే అభివృధ్ధి ప్రక్రియకు ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేశాము. టూకీగా చెప్పాలంటే ఏకకాలంలో ఎన్నో చర్యలు చేపట్టవలసివచ్చింది. ఒరిస్సా సంస్థలో మాకు మేము ఆలోచించుకునే ప్రక్రియ మొదలుపెట్టాము. సంవత్సరానికి రెండుసార్లు కోర్ గ్రూప్ సమావేశమైంది. జిల్లా స్థాయిలోని జట్లు రైతు నాయకులతో కలిసి సమాలోచనా సమావేశాలు నిర్వహించాయి. స్థానిక రైతు సంస్థలతో నిర్దిష్టమైన విషయాలపైన కూడా సమావేశాలు ఆధారపడడం అలవాటైంది. స్థానిక ప్రజలకి వారి విజ్ఞానంలో సాంప్రదాయాలలో ఉండే నమ్మకం పోయి ఆత్మన్యూనతకు లోనుకాసాగారు. అభివృధ్ధి ప్రక్రియకు నాయకత్వం వహించే బాధ్యత వారు తీసుకోగలిగేలా చెయ్యాలంటే వారు ఈ ఆటంకాలను ఛేధించుకోవాలి. అందుకొరకు మేము వారి పరిస్థులను, వారి అవసరాలను, ప్రాధన్యతలను అర్ధం చేసుకుని వారి విజ్ఞానానికి సముచితమైన గౌరవం ఇవ్వవలసి వచ్చింది.

తరచూ సమావేశమై, సంభాషిస్తూ ఉండడం వలన రైతులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని వారి విజ్ఞానాన్ని ధైర్యంగా పంచుకోగలిగారు. ప్రజలే నా.యకత్వం వహిస్తున్న కార్యక్రమాలు అమలౌతున్న ప్రదేశాలకు రైతులను తీసుకుపెళ్లడం కూడా జరిగింది. దక్షిణ భారత దేశంలోని దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ మరియు ఉత్తర భారత దేశంలో డిడోరి మరియు బీజ బచాన్ ఆందోళన్ ను సందర్శించి రాగా రైతుల నేతృత్వంలో వారి భూములు జీవవైవిధ్యంతో ఎలా విలసిల్లగలవో, రైతులు వారికున్న వనరులు, పరిజ్ఞానం, పట్టుదలతోనే ఆహారాన్ని ఎలా పండించుకోగలరో రైతులు ప్రత్యక్షంగా చూడగలిగారు.



▪ స్థానిక వరి రకం యొక్క దిగుబడి.

అందువలన, వారు వారి ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందగలిగారు. స్థానిక విత్తనాలను ఎంపిక చేసి, కొత్త రకాలు సృష్టించడంలో ఆదివాసి మహిళలకు ఉన్న అపారమైన పరిజ్ఞానం, పంట ఉత్పత్తిలోని వివిధ దశలలో వారు పోషించే పాత్రకు గుర్తింపు రావడం మొదలైంది. స్థానిక జీవవైవిధ్యం మరియు స్థానిక పంట వ్యవస్థలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయన్ని విషయం మాకు అర్ధమయ్యింది. ఆహార భధ్రతకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టడంలో మరియు వ్యవసాయన్ని సుస్థిరం చెయ్యడంలో స్థానిక పరిజ్ఞానం ఎలా తోడ్పడగలదో తెలుసుకోవడంలో మా బృందం మొత్తం నిమగ్నమైంది.

## విత్తనాలు, విజ్ఞానం పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం

రైతు సంస్థలను బలోపేతం చేసే ప్రక్రియ వరుసపెట్టి కొన్ని గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించడంతో, వార్షిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడంతో మొదలైంది. సాంప్రదాయ విజ్ఞానం ఆధారంగా స్థానిక ఆహార ఉత్పత్తి వ్యవస్థల నిర్వహణ రైతులే చేపట్టేలా రైతులను కూడగట్టడం అంత సులభంగా జరుగలేదు. కానీ, కొంతమంది వృధ్ధ రైతులు ఉదారంగా నాయకత్వం వహించి ఈ ప్రక్రియను ముందుకు నడిపించారు. మహిళలు కూడా అన్ని సమావేశాలలో క్రియాశీలకమైన పాత్ర వహించారు. ఎక్కువ కాలంపాటు నిలువ ఉంచుకోగల ఆహార పంటల అవసరాన్ని నొక్కి చెప్పారు. పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించడంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతను గురించి మరీ మరీ చెప్పారు.

సాంప్రదాయ పంటలు, మొక్కలలో వైవిధ్యం అంతరించి పోతోందన్న విషయం అందరి దృష్టికి తెచ్చారు. సీడ్ మ్యాపింగ్ అభ్యాసాల ద్వారా విత్తనాల వైవిధ్యాన్ని గుర్తించడంలో స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు (బాక్స్ చూడండి). విస్తారమైన ఆహార వైవిధ్యం మరియు వివిధ రకాల అటవీ ఉత్పత్తులను గుర్తించడానికి రైతులతో జీవవైవిధ్య మ్యాపింగ్ కార్యక్రమాలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ చర్చల వలన స్థానిక విత్తనాలు వృధ్ధి చేసే, తోటి రైతులతో పంచుకుని, స్థానిక ఆహార వ్యవస్థలను వ్యాప్తి చేసేలా స్ఫూర్తి పొందుతారు. వీటికి తోడు, చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారంపై కొత్త తరానికి ఆసక్తి పెరగడానికి ఆహార ఉత్సవాలు (ఫుడ్ ఫెస్టివల్స్) కూడా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భాలన్నీ కూడా ప్రజలు ఒకచోట కలుసుకుని, చర్చించుకుని, విత్తనాలు మరియు విజ్ఞానం పరస్పరం ఇచ్చి పుచ్చుకునే అవకాశాలను కలుగచేశాయి. అన్నింటికన్నా ముఖ్యంగా ఆదివాసి రైతుల మధ్య సుహృధ్భావాన్ని పెంపొందించడానికి ఈ ప్రయత్నాలు ఎంతో దోహదపడ్డాయి.

ఆహార భధ్రతా అంశాలు కాక ఒరిస్సా సంస్థ తన అడ్వకేసీ (సమర్ధించుకునే భావాన్ని వినిపించడం) మరియు నెట్వర్కింగ్ (ఒకరితో ఒకరిని అనుసంధానం చెయ్యడం) కార్యక్రమం ద్వారా రైతు సంస్థలకు ఇతర సంస్థలతోనూ, స్వఛ్ఛంద సంస్థలతోనూ లంకెలు ఏర్పరుచుకోవడానికి తోడ్పడింది. ఇప్పుడు రైతులకు వారి జీవనోపాధులను ప్రభావితం చేసి, వారి చేతుల్లో లేని బాహ్య విషయాల గురించి తెలిసి ఉండడమే కాక, అవసరమైతే అటువంటి పరిణామాలను ఎదిరించడానికి కూడా సిధ్ధపడుతున్నారు. ఉదాహరణకి నేషనల్ రూరల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారంటీ యాక్టు (ఎల్.ఆర్.ఇ.జి.ఎ) కు అనుకూలంగాను, జి.ఎమ్. విత్తనాలకు వ్యతిరేకంగానూ ఉద్యమాలు నడిపారు

# మరింత విత్తన వైవిధ్యం

విత్తన వైవిధ్య పటాలు ? సుస్థిర వ్యావసాయాన్ని ప్రోత్సహించడంలో మేము చేపట్టే మొట్టమొదటి పని రైతుల వద్ద ఉన్న వివిధ రకాల విత్తనాలను గుర్తించడం. రైతు బృందాలు వారి వారి గ్రామాలలో ఏ యే విత్తనాలు ఉన్నాయో, వాటి వాటి లక్షణాలు వివరిస్తూ గుర్తించారు. ఒక కుటుంబం యొక్క అవసరాలను బట్టి, భూమి రకాన్ని బట్టి, పొలంలోని ఇతర పరిస్థితులను బట్టి విత్తనాలను ఎంపిక చేయడం జరిగింది

స్థానిక విత్తనాల గురించి ఆదివాసి మహిళలకు ఎంతో పరిజ్ఞానం ఉన్నట్లుగా మేము ఈ ప్రక్రియలో తెలుసుకున్నాము. ఈ పరిజ్ఞానం భావితరాలకు చేరడానికి స్థానిక సంస్థలైన గ్రామ సంఘటనలు ?బీజ మాతలు? (విత్తన తల్లులు) పాత్ర పోషించడానికి 28 మంది ఆదివాసి మహిళలను ఎంపికచేసారు. ఈ ప్రక్రియలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. చిరు ధాన్యాల రకాలన్నీ తుడిచిె ఎట్టుకుపోయేయనుకున్న గ్రామాలలో సైతం చాలా మంది మహిళలు చిన్న చిన్న మళ్లల్లో సాంప్రదాయ రకాల చిరుధాన్యాలు పండిస్తూనే ఉన్నారు. మేము మొత్తం 102 సాంప్రదాయ వరి రకాలను, 18 రకాల అపరాలను, 6 రకాల చిరుధాన్యాలను, 24 రకాల కూరగాయలను, 4 రకాల దుంప పంటలను, 3 రకాల నూనె పంటలను గుర్తించాము.

విత్తనాలు ఇచ్చిపుచ్చుకోవడం ? విత్తనాలు మరింత విస్తృతంగా ఇచ్చిపుచ్చుకోవడానికి సామాజిక విత్తనాల జాతరలు నిర్వహించబడ్డాయి. వీలైనంత ఎక్కువమంది రైతులను ఆకర్షించడానికి ఈ జాతరలు సాంప్రదాయ పండుగల రీతిలో జరుపబడ్డాయి. మల్కన్ గిరిలో జరిగిన విత్తనాల పండుగలో 20,000 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. వందలాది సాంప్రదాయ విత్తనాలు రకాలు ఇచ్చిపుచ్చుకునే ఈ పండుగ రాష్ట్ర స్థాయిలో జరిగిన సమావేశాలను తలపించింది. పూర్తిగా రైతులే నిర్వహించిన మల్కన్ గిరి మరియు కంధమల్ విత్తనాల పండుగలు ఎంతో విజయవంతమయ్యాయి. ఉదాహరణకుః సాంప్రదాయ సువాసనాభరితమైన వరి రకాల విత్తనాలను మొత్తం 231 మంది రైతులు ఇచ్చిపుచ్చుకున్నారు. అడవులను సంరక్షించుకోవాలనే సందేశాన్ని అందించడానికి కూడా ఈ జాతరలు వేదికగా మారాయి. రింగినిగుడ కు చెందిన 30 ఆదివాసీ మహిళలు 105 రకాల ఔషధ మొక్కలను లేదా భాగాలను (ఆకులు, వేళ్ళు, పండ్లు, గింజలు, తొక్క, బెరడు, సాలు) ప్రదర్శనకు ఉంచారు. వీటితో పాటూ 15 రకాల దుంప పంటలు, 8 రకాల ఆకు కూరలు, పుట్టగొడుగులు, జీడిపప్పు, చింతపండు, విప్ప వంటి పంటలను కూడా ప్రదర్శించారు.

## సానుకూల ఫలితాలు

గత కొన్నేళ్ళుగా మేము చేసిన పనిని ఒకసారి వెనుతిరిగి చూసుకుంటే, ఈ ప్రాంతంలో ఎన్నో మంచి ఫలితాలు కనిపిస్తాయి. మొత్తానికి ఈ ప్రాంతంలో 5000 మందికి పైగా రైతులు సభ్యులుగా ఉన్న ఆరు రైతు సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సంస్థలన్నీ సాంప్రదాయ వ్యవసాయంపైన ఆధారపడ్డ పంట వ్యవస్థలను ప్రోత్సహించడంలో నిమగ్నమై ఉన్నాయి. రైతులు వారికి వారే అనేక రకాల జాతరలను కూడా నిర్వహించుకుంటున్నారు. (బాక్స్ చూడండి). మిశ్రమ పంట విధానంలో రైతులు అనేక రకాల పంటలను వేయడం మొదలుపెట్టేరు. వారు మినుము, కంది, రాజ్మా, చిక్కుడు, అలసంద వంటి అపరాలను, ధాన్యపు జాతి పంటలైన మొక్క జొన్న, వరి వంటి పంటలతో కలిపి పెంచసాగారు. కొంతమంది రైతులు చిరుధాన్యాలను, బెండ వంటి కూరగాయలను ఆకుకూరలతో కలిపి నాటారు. చిరుధాన్య ఆధారిత పంట వ్యవస్థలను పునురుద్ధరించడం వలన మల్కన్ గిరిలో, 2008లో మామూలు పొలాలలో రైతులు ఏమాత్రం దిగుబడి సాధించలేని సమయంలో, 739 చిన్న కారు ఆదివాసి రైతులు వారు వేసిన 6 నుండి 14 రకాల మహిళలు జీవవైవిధ్యాన్ని పరిరక్షించేందుకు వ్యవసాయంతో పాటూ మరెన్నో ఇతర కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి ఆదివాసీ కుటుంబం ఎంతో వైవిధ్యం కలిగివున్న పెరటితోట కలిగివుండడం పరిపాటి. ఆసక్తి గల మహిళలు కొంతమంది ఈ ?ఘర్బాడీ? వ్యవస్థను మళ్లీ మొదలుపెట్టారు. సేలకోతను అరికట్టడానికి తోటల పెంపకాన్ని చేపట్టేందుకు వీలుగా చెట్ల నర్సరీలను కూడా ఈ మహిళలు చేపట్టారు. ఈ నర్సరీలలో పశువుల మేతకు, వంటచెరకుగానూ పనికివచ్చే చెట్లను, పళ్ల చెట్లను పెంచి, ఆసక్తితో మొక్కలు నాటి వాటిని పరిరక్షించే గ్రామస్తులకు వాటిని పంచిపెట్టారు.

వారి వ్యవసాయ జీవనోపాధులపై ప్రభావం చూపే పెద్ద అంశాల గురించిన అవగాహన పెరగడంతో రైతు నాయకులు ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొనడం మొదలుపెట్టారు. రాష్ట్ర స్థాయిలోనే కాక భారత దేశ ప్రభుత్వం, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భువనేశ్వర్ లో బి.టి. వంకాయపై నిర్వహించిన జాతీయ స్థాయి బహిరంగ విచారణలో కూడా వారు పాల్గొన్నారు. ఈ అవగాహనను మరింత పెంచడానికి వారి జి.ఎమ్.ఒ. విత్తనాలపై, బి.టి. విత్తనాలపై గ్రామాలలో, గ్రామ పంచాయితీ మరియు జిల్లా స్థాయిలలో ఉద్యమాలు నిర్వహించారు. మల్కన్ గిరి గ్రామంలో అడవులపై వారికి గల సాంప్రదాయ హక్కుల కొరకు ఎన్నోసార్లు పోరాటం సాగించారు. బయట కంపెనీలు వారి అడవులను ఆక్రమించడాన్ని ఎదిరించారు.

స్థానిక విత్తనాలను గురించి తెలుసుకోవాలనే ప్రయత్నం ఇప్పటికే మేము పనిచేసే ప్రాంతాల చుట్టు పక్కల వ్యాపిస్తోంది. అధిక ఉత్పత్తి ఇవ్వగల లక్షణాలు ఉన్న స్థానిక విత్తనాలను వృద్ధి చేసే పని మల్కన్ గిరిలో మరో నాలుగు సంస్థలు మొదలుపెట్టాయి. మల్కన్ గిరిలో 2009 లో జరిగిన సామాజిక విత్తనాల జాతరలో (కమ్యూనిటీ సీడ్ ఫెస్టివల్) మల్కన్ గిరిలోని ఆరు బ్లాకులకు మరియు ఇతర ప్రాంతాలకు చెందిన 1500 మంది రైతులు విత్తనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఒరిస్సా రాష్ట్రంలోని ఆరు జిల్లాలకు చెందిన వంద మందికి పైగా ఆదివాసీ రైతులు (10 స్వచ్ఛంద సంస్థల తరపున రాగా) మధ్యప్రదేశ్ నుండి వచ్చిన ఒక బృందంతో పాటూ ఈ మల్కన్ గిరి విత్తనాల పండుగలో పాల్గొన్నారు. ఇవి చాలా ప్రోత్సాహకరమైన చిహ్నాలు

**Biswamohan**
40/570, Laxmi Vihar,
Po. Sainik School,
Bhubaneswar – 751 005
Orissa, India
Tel. 0674 - 2587 243, 3294620
E-mail: info@orrissa.co.in; www.orrissa.co.in

**ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుట 13, సంచిక 3, సెప్టెంబర 2011**

బి. సురేష్ రెడ్డి మరియు టి. ప్రవీణ

# జీవనోపాధులపై అభివృద్ధి ప్రభావం

పట్టణాల అభివృద్ధి ఆ చుట్టు పక్కల ప్రాంతాలలోని వ్యవసాయం మీద, పశువుల మీద, అక్కడ నివశించే ప్రజల జీవనోపాధుల మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. పట్టణాల చుట్టుపక్కల ప్రాంతాలలో నివశించే పేద ప్రజల జీవనోపాధులపై ప్రతికూల ప్రభావం అంతగా పడకుండా ఉండాలంటే వారిని పట్టణాల అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములను చేయడం చాలా అవసరం.

పట్టణాలు విస్తరించడంతో సాధారణంగా ఆ చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకు ఉపయోగించడం జరుగుతుంది. ఇలా పట్టణాలు వ్యాప్తి చెందడం అక్కడ ప్రజలపైన అనుకూల, ప్రతికూల ప్రభావాల రెండింటిని కలుగజేస్తుంది. ఎటువంటి క్రమబద్ధీకరణ శాసనాలూ లేని పక్షంలో, ఇలా వ్యవసాయ భూములు వ్యవసాయానికి దూరం అవ్వడం అన్నది అసలైన పట్టణాభివృద్ధి మొదలవడానికి కూడా ముందుగానే (అంటే దాదాపు ఒక పది సంవత్సరాల పైనే) మొదలవుతుంది. ఫలితంగా, ఆ భూమి అసలైన సొంతదారులు నిర్లక్ష్యం చేయబడతారు. వారు వారి జీవనోపాధులను పోగొట్టుకుని చిన్నా చితకా పనులలోకి సెట్టిపేయబడతారు. అంతకన్నా మంచి ఉద్యోగాలు సంపాదించడానికి తగిన నైపుణ్యాలు వారికి ఉండవు.

ఇటీవల కాలంలో ముఖ్యంగా పట్టణాల చుట్టుపక్కల ఎన్నో ఎకరాల వ్యవసాయ భూమి వాణిజ్యపరమైన ప్రయోజనాలకు, రియల్ ఎస్టేట్ (ఇళ్ల స్థలాల వ్యాపారం) కొరకు ఉద్దేశించబడింది. పట్టణాల చుట్టుపక్కల గ్రామాలలో నివసించే ప్రజల జీవితాలపై, జీవనోపాధులపై ఇది ఎంతో ప్రభావాన్ని చూపుతుంది. వ్యవసాయం పైన, రైతుల జీవనోపాధుల మీద అభివృద్ధి .యొక్క ప్రభావం ఎలా ఉందో తెలుసుకోవడానికి 2005–06 లో హైదరాబాద్ చుట్టుపక్కల రంగారెడ్డి జిల్లాలోని గ్రామాలైన కొండాపూర్, శామీర్పేట్ మరియు మహేశ్వరం ప్రాంతాలలో ఒక అధ్యయనం చేపట్టడం జరిగింది. మహేశ్వరం ప్రాంతానికి సంబంధించిన అంశాలు ఈ వ్యాసంలో చర్చించబడ్డాయి.

మహేశ్వరం హైదరాబాద్ కి 28 కి.మీ. సమీపాన ఉంది. 3500 గడపలున్న ఈ గ్రామంలోని ప్రజలకు వ్యవసాయం, పశుపోషణ ప్రధాన జీవనోపాధి మార్గాలు. ఇక్కడు 500 ఎకరాలలో పంటలు పండిస్తున్నారు. వరి, కూరగాయలు, పూలు, మొక్కజొన్న, జొన్న మరియు ఆముదం ప్రధాన పంటలు.

హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తూ ఉండడంతో ఈ అభివృద్ధి మహేశ్వరం ప్రాంతంలోని జీవనంపై అనేక విధాల ప్రభావం చూపింది. ప్రధానంగా అత్యంత కీలకమైన వనరు ? భూమి మీద. అంతర్జాతీయ విమానాశ్రయం వలన, ప్రతిపాదిత ఫ్యాబ్ సిటీ మరియు ఔటర్ రింగ్ రోడ్ (ఓ.ఆర్.ఆర్) ఏర్పాటు వలన భూమి ధరలు చాలా పెరిగిపోయాయి. ప్రభుత్వం తలపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల కారణంగా భూమికి గిరాకీ పెరిగి, రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుని భూమియొక్క ధరలు ఒక్కసారిగా పెరిగాయి. 2004 నాటి నుండి భూమి ధరలు స్థిరంగా పెరుగుతూ వస్తున్నాయి. 2004 నుండి 2006 మధ్యలో, అంటే కేవలం రెండు సంవత్సరాల కాలంలో భూమి ధర ఎకరం లక్ష రూపాయల నుండి ఎకరం రూ. 1.30 కోట్ల వరకూ పెరిగింది.

భూముల ధరలు పెరగడంతో రైతులు వారి భూములను అమ్మసాగారు. విద్యుత్ సరఫరా తగినంతగా లేనందున, నీటిపారుదల సౌకర్యం సరిగా లేనందున రైతులు వారి భూములను తొందరగానే అమ్మివేశారు. వ్యవసాయ భూమిలో తరుగుదల 2005 నాటి నుండి ఆరంభమయింది. గ్రామంలో ఇప్పుడు దాదాపు పట్టా భూములన్నీ అమ్ముడుపోయాయి. ?వ్యవసాయం కొద్దిగానన్నా లాభముంటే ఇంత తొందరగా అమ్ముకుంటిమి? అంటారు మహేశ్వరానికి చెందిన కిషన్.

అయితే, ఇలా భూములను అమ్ముకోవడం వలన అందరూ మంచి లాభాలు పొందలేదు. ఇక్కడ తండాలకు చెందిన లంబాడీలు వారి భూములను మొదట్లో అమ్ముకోలేదు. వారు వారి జీవనోపాధికి పశువులపై ఆధారపడ్డారు. కాబట్టి పశుగ్రాసం కోసం వారు ఉంచుకున్న భూములను మొదట్లో ధరలు పెరిగినప్పుడు అమ్ముకోలేదు. ఇది వారికి తరువాత 2006లో అధిక ధరలకు వారి భూములను అమ్మినప్పుడు ఎంతో లాభాన్ని సమకూర్చిపెట్టింది. కానీ, మొదట్లో భూములను అమ్ముకున్న వారికి అంత లాభం రాలేదు. ఎన్నో సంవత్సరాలుగా ఆ భూమిని కాపాడుకుంటూ వస్తున్న రైతులు తొలి దశలో భూములను అమ్మి, ఆ భూములను కొన్నవారికంటే కూడా పేదవారయ్యారు.

ఈ భూముల అమ్మకం లావాదేవీల్లో ఎక్కువగా లాభపడింది మధ్యవర్తులే. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రధాన జీవనోపాధి మార్గంగా మారిందంటే ఆశ్చర్యమేముంది?

ఈ భూములన్నింటినీ ఆఫీసులు, అపార్ట్ మెంట్లు కట్టడానికి ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారు. ఇప్పటికే 25% వరకూ భూమి ఇళ్ల స్థలాలుగా మార్చబడింది.

కానీ, మహేశ్వరం చుట్టుపక్కల ఉన్న నాగుల్ తండా, కొత్వాల్ చెరువు తండా మరియు దయాల్కుండ తండా ప్రాంతాలలో నివసిస్తున్న షెడ్యూల్ తెగల ప్రజల భూములు ఇంకా వారిదగ్గరే ఉన్నాయి. వీరికి వ్యవసాయం మీద ఎక్కువ ఇష్టం ఉండడం వలన భూములను అమ్మడానికి తొందరపడలేదు. అంతే కాక వీరిలో ప్రభుత్వం నుండి భూములు పొందిన కొన్ని కుటుంబాలకు ఆ భూములను అమ్మే హక్కు లేదు కాబట్టి పెద్ద ఎత్తులో కాకున్నా, ఇక్కడ వ్యవసాయం ఇంకా కొనసాగుతోంది. ఈ గ్రామాల్లో ఇంకా 300 కుటుంబాల వద్ద అమ్మడానికి 1, 2 ఎకరాల భూమి ఉంది. తక్కిన భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల వద్ద ఉంది.

### వ్యవసాయం మరియు వ్యవసాయాధారిత జీవనోపాధులపై ప్రభావం.

పట్టణాల అభివృద్ధి ప్రక్రియలో వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింది. చాలామంది రైతులు, వ్యవసాయ కూలీలు వారి జీవనోపాధిని కోల్పోయారు. ఇప్పుడు వారంతా కొత్త జీవనోపాధి మార్గాలు పెతుక్కున్నారు. కొన్ని కుటుంబాలు ఇదివరకటి జీవనోపాధులను పూర్తిగా వదిలిపెట్టేయగా, మరికొంత మంది ఆ ప్రాంతంలోని అవసరాలు, అవకాశాల మేరకు నారి జీవనోపాదుల స్థాయిని ఎంచుకున్నారు. అధ్యయనం చేపట్టిన మూడు గ్రామాలలో అప్పటివరకు వ్యవసాయం ప్రధాన జీవనోపాధి మార్గంగా ఉండేది. ఇప్పుడు వ్యవసాయం పెనుకబడింది. చాలా వరకూ కుటుంబాలకు రియల్ ఎస్టేట్ వ్యాపారం, మేస్త్రీ పని ప్రధాన వృత్తులుగా మారాయి.

వ్యవసాయం క్రింద ఉన్న భూమి గణనీయంగా తగ్గిపోయింది. ఇంతవరకూ ఆ ప్రాంతంలో జరిగిన వాటర్ షెడ్ అభివృద్ధికి మహేశ్వరం అంతర్జాతీయంగా మంచి పేరు ప్రఖ్యాతులు గడించింది. రాష్ట్రం

లోని వివిధ గ్రామాలలో వాటర్ షెడ్ పనులు చేపట్టడానికి చాలామంది గ్రామస్థులకు మహేశ్వరం

ఆదర్శంగా నిలిచింది. ఇప్పుడది చరిత్రలో కలిసిపోయింది. సత్తెమ్మ అనే వ్యవసాయ కూలీ ఇలా అంటుంది: ?అప్పుడు కష్టపడే బతికినం. ఇప్పుడు పైసా పుట్టువడి ఉంది కానీ, బయటపోయి తీసుకోవాలి?.

పట్టణాలు అతిపేగంగా విస్తరిల్లడం వలన కలిగిన ఎన్నో అనర్థాలకు పెరి–అర్బన్ (శివారు ప్రాంత) వ్యవసాయం కొంతవరకూ పరిష్కారం కాగలదు. అధ్యయనం చేసిన గ్రామాల్లో కొంత మంది వారి భూముల్లో కొంత అమ్మి, ఇళ్లు కట్టి అద్దెకు ఇస్తున్నారు. వ్యవసాయం కన్నా వారికి ఈ పని సులువుగా ఉంది.

అధ్యయనం జరిపిన గ్రామాలలోని పంట పొలాలు గతంలో అనేక రకాల పంటలతో వైవిధ్యభరితంగా ఉండేవి. 1996 లో వరి, జొన్న, గోధుమ, కంది, మినుములు, పెసలు, అరికలు, కొర్రలు, చిక్కుడు, సజ్జలు, సాములు, పేరుశెనగ, ఆముదం, రాగి మరియు అనేక రకాల కూరగాయలు పండించే వారు. మారిన భూవినియోగ పద్ధతిలో అవి ఇప్పుడు 3 – 4 రకాల పంటలకే పరిమితమయ్యాయి.

సాగు పంటల వైవిధ్యమే కాక, సాగు చెయ్యని మొక్కల వైవిధ్యం కూడా అంతరించ పోయింది. సాగులో ఉన్న పంటలతో బాటుగా ఈ మొక్కలు తమ పొలాలల్ పెరిగేవని ఎన్నో పోషకాలు కల ఈ మొక్కలు తక్కువ ఖర్చులో తమకు మంచి ఆరోగ్యాన్ని అందించేవని ఈ గ్రామాలలోని మహిళలు చెప్పారు. ఇటీవలి కాలం వరకూ పేద కుటుబాలలోని మహిళలు, పిల్లలూ ఉచితంగా లభించే ఆకుకూరలు తిసేవారు. కలుపుతీత తరువాత పొలం నుండి తిరిగి వస్తూ వీటిని ఇంటికి తీసుకుని వచ్చే వారు.

### పశు సంపదపై ప్రభావం.

మహేశ్వరంలో ఇంతకు ముందు ఒక్కో కుటుంబానికి 25 ? 50 పశువులు ఉండేవి. కానీ ఇప్పుడు వాటి సంఖ్య తరిగిపోతోంది. ఇలా పశువుల సంఖ్య తరిగిపోవడానికి ముఖ్య కారణం పశువుల పోషణకు ఉపయోగపడే ఉమ్మడి పచ్చిక బయళ్లు తగ్గిపోవడమే. ?మేక మెయ్యడానికి కూడా జాగా లేదు? అంటుంది మహేశ్వరానికి చెందిన హంసమ్మ. రియల్ ఎస్టేట్ వ్యవహారాలు పెరగడం వలన భూములు కొనుక్కున్నవారు వారి స్థలాల చుట్టూ కంచెలు ఏర్పరుచుకోవడం వలన, కంపెనీలు స్థాపించడం వలన ఉమ్మడి పచ్చిక భూములు తగ్గిపోయాయి. మారుతున్న భూవినియోగ తీరుతో బాటు, ఉమ్మడి పచ్చికబయళ్ల విస్తీర్ణం, ఉత్పాదకత తగ్గిపోవడంతో పశుగణంలో చాలా వరకు మార్పులు చోటుచేసుకున్నాయి.

### ముగింపు.

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా హైదరాబాదు పరిసర ప్రాంతాల్లో భూమి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇలా అమాంతంగా ధరలు పెరగడం వలన కొంతమంది భూస్వాములు లాభపడినా వ్యవసాయం, పశుపోషణ దెబ్బ తినడంతో వ్యవసాయ కూలీలు మరియు భూమిలేని పేదల జీవనోపాధులు అస్తవ్యస్తమయ్యాయి. కాబట్టి పట్టణ పరిసర ప్రాంతాలలోని పేదప్రజలకు ఉద్దేశించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి నిర్ణయాలు తీసుకుసేటప్పుడు వారిని కూడా అందులో భాగస్వాములను చెయ్యాలి. ఈ విధంగా చెయ్యడం వలన వారి నిజమైన అవసరాలేమిటో తెలుసుకుని, వాటిని తీర్చి, వారి జీవనోపాధులను కాపాడడం కుదురుతుంది.

**B Suresh Reddy**
Associate Professor
Research Unit for Livelihoods and Natural Resources,
Centre for Economic and Social Studies, N.O.Campus,
Begumpet, Hyderabad-500 016.
E-mail: Srihithasuresh@yahoo.com

**T Praveena**
Advocacy Officer, Balasahayoga Project,
Hyderabad, Care India.
E-mail: Praveenatirumuru@gmail.com

**ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుట 13, సంచిక 4, డిసెంబర 2011**

■ టి. హేక్ మరియు గ్రెగరీ రేక్

# కొద్దిపాటి భూమితో ఎంతో మార్పు సాధ్యం

విస్తారంగా భూమిని పంచినట్లయితే సురక్షితమైన భూస్వామ్య హక్కులు సుస్థిరమైన, సుసంపన్నమైన, ప్రశాంతమైన సమాజాల నిర్మాణానికి పునాది కాగలవు. ఆంధ్ర ప్రదేశ్ లో రెండు లక్షలకు పైగా భూమి లేని నిరుపేద కుటుంబాలు భూమి స్వంతదారులు కావడంతో వినూత్నమైన ఈ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ నమూనా భారతదేశంలోని అనేక ఇతర రాష్ట్రాలలోని భూవితరణా కార్యక్రమాలకు ఆదర్శంగా నిలిచింది.



■ సూక్ష్మ స్థలాలు – ఒక సంవత్సరం తరువాత

సరళీకృత ఆర్థిక విధానాల తరువాత ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నప్పటికీ భారత దేశం ఇప్పటికీ వ్యవసాయ ప్రధానమైన దేశమే. ఇప్పటికీ దేశంలోని 58 శాతం జనాభా వారి జీవనానికి వ్యవసాయం, మరియు సంబంధిత సేవలపైనే ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో దేశం సుసంపన్నంగా మారడానికి ఉన్న ప్రధానమైన అడ్డంకి పేద ప్రజలకు భూమి అందుబాటు లేలేకపోవడం. భారత దేశానికి స్వతంత్ర్యం వచ్చిన నాటి నుండీ ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

వ్యవసాయిక భూస్వామ్య వ్యవస్థను వారసత్వంగా పొందిన స్వతంత్ర భారతం అనేక రకాల భూసంస్కరణలు చేపట్టింది – మధ్యవర్తులను రద్దు చెయ్యడం; లాండ్ సీలింగ్ మరియు సీలింగ్ లో మిగులు భూములను భూమిలేనివారికి, తక్కువ భూమిగల పేద కుటుంబాలకు పంచిపెట్టడం; మరియు కౌలుదారీ చట్టాన్ని రద్దుచేయ్యడం.

గత 60 సంవత్సరాలుగా ఈ భూసంస్కరణలు అమలౌతున్నా భారత దేశంలో ఇంకా ఎంతోమందికి చెప్పుకోదగ్గ స్థాయిలో భూమి లేదు. మరెంతోమందికి ఆ కొద్దిపాటి భూమి కూడా లేదు. వ్యవసాయం మీద ఆధారపడే జనాభాలో దాదాపు 63 శాతం మందికి ఉన్న భూమి ఒక హెక్టారుకన్నా తక్కువ. పెద్ద కమతాలు, అంటే 10 హెక్టార్లకు పైన ఉన్న కమతాలు కేవలం 2 శాతం మంది చేతుల్లో ఉన్నాయి. మొత్తం వ్యవసాయాధారిత కుటుంబాలలో 43 శాతంమంది అస్సలు భూమిలేనివారు లేదా ఇంచుమించు వారితో సమానమైన వారు (0.2 హెక్టార్ల కన్నా తక్కువ భూమి ఉన్నవారు). అంటే అత్యంత ధనవంతులైన 10 శాతం మంది భూమిపై గుత్తాధిపత్యం కలిగి ఉండడం వలన, 1951 తో పోలిస్తే ఈ వ్యత్యాసాలు ఇప్పుడు మరింత ఎక్కువయ్యాయని అధ్యయనాలు తెలుపుతున్నాయి. మహిళలు, వెనుకబడిన వర్గాల ప్రజలు మరింత వెనుకబాటుతనంలోకి నెట్టివేయబడుతున్నారు. భారతదేశంలో, వ్యవసాయంలోని కూలిపని అత్యధికంగా స్త్రీలే చేసినప్పటికీ కేవలం 7 శాతం మంది మాత్రమే వ్యవసాయ భూములపై హక్కులు కలిగి ఉన్నారు. చట్టబద్ధమైన హక్కులు కలిగి ఉండని కారణంగా మహిళలు మరింత దోపిడీకి గురౌతున్నారు. ఈ హక్కులు లేని కారణంగా వారు సంస్థాగత రుణాలు పొందడానికి అర్హులు కారు.

రూరల్ డెవల్ప్మెంట్ సంస్థ (ఆర్.డి.ఐ. – గ్రామీణ అభివృద్ధి సంస్థ) పేద ప్రజలకు భూమిపై హక్కులు సాధించి పెట్టడానికి పూనుకుంది. దారిద్ర్య నిర్మూలనకు చాలా సందర్భాలలో, రూఢియైన మొట్టమొదటి మెట్టు భూమిపైన సుస్థిరమైన హక్కును కలిగిఉండడమే అన్న ఆర్.డి.ఐ. వారి దృఢ విశ్వాసం, వారి ప్రభావశీలమైన కృషికి పునాది. భూమి స్వంతం అవ్వడమంటే ఒక కుటుంబానికి నిలకడైన ఆదాయం, ఆవాసం, మెరుగైన పోషణ అందినట్లే. అన్నింటికన్నా ముఖ్యంగా వారు భూమిలేకుండా ఉన్నప్పుడు వారికి అంతగా అందని గౌరవప్రదమైన జీవితాన్ని వారు భూమి ఉన్నప్పుడు గడపగలరు.

భూమిపై హక్కులు పొందడంలో పేదలు ఎటువంటి అడ్డంకులు ఎదుర్కుంటున్నారో తెలుసుకోవడానికి ఆర్.డి.ఐ. సంస్థ సంబంధిత విధానపరమైన, కార్యక్రమపరమైన అవరోధాలను అర్థంచేసుకునే అధ్యయనాలు చేపట్టింది. విధానాలలో, చట్టాలలో, కార్యక్రమాలలోమార్పు తీసుకునిరావడానికి ప్రభుత్వానికి ఆచరణయోగ్యమైన, వివరణాత్మకమైన సిఫార్సులు చెయడానికి ఈ అధ్యయన ఫలితాలే ఆధారం. భారతదేశంలో వేళ్ళూనుకుని ఉన్న సమస్యల కారణంగా, భూసంస్కరణల గురించి జరిగే ప్రతి చర్చనూ, కార్యక్రమాన్నీప్రభుత్వమే నడిపించాలన్నది ఆర్.డి.ఐ. నమ్మకం. కానీ, పూర్తి స్థాయిలో ఆ పనిని ఆర్.డి.ఐ. కానీ, మరే ఇతర సంస్థ కానీ చేయలేదు. అందుకని ఆర్.డి.ఐ. ప్రభుత్వంతో సన్నిహితంగా పనిచేస్తుంది. ప్రస్తుతం ఆర్.డి.ఐ. నాలుగు రాష్ట్రాలలో – పశ్చిమ బెంగాల్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్రాలలో పనిచేస్తోంది.

మైక్రో–ప్లాట్స్ (సూక్ష్మ స్థలాలు– అతి చిన్నభూభాగాలు/స్థలాలు)

గ్రామీణ భారతంలో దాదాపు 15 మిలియన్ల కుటుంబాలు పేదగాను, భూమిలేకుండాను ఉన్నాయి . మరెన్నో మిలియన్లమందికి వారు ఉంటున్న భూములకు సంబంధించి సురక్షితమైన, చట్టపరమైన హక్కులు లేవు. మామూలుగా దారిద్ర్య నిర్మూలనకు చేపట్టే ప్రయత్నాలు చట్టపరంగా భూమిపై హక్కులేని ఈ కుటుంబాలను ఉపేక్షిస్తాయి. భూమి పునాదిగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు క్రమంగా విద్య, ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు, పోషణ మరియు పరపతి అందుబాటు వంటివాటిని అందుకుని వారు అనుభవిస్తున్న దుర్భర దారిద్ర్యం నుండి బయటపడతారు.

సాంప్రదాయ పరిమాణం గల కమతాలతో భూస్వామిత్వం పెంచడానికి గతంలో చేసిన ప్రయత్నాలు మిశ్రమ ఫలితాలను ఇచ్చాయి. కొన్ని సందర్భాలలో పంచడానికి సరిపడా భూభాగం లేకపోగా, కొన్ని సందర్భాలలో అందుకు తగిన ప్రభుత్వ నిధులు లేకపోవడం జరిగింది.

ఇదే లక్ష్యాన్ని చేరుకోవడానికి లాండెసా సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో, మరొక మార్గాన్ని ఏర్పరిచింది. అవే మైక్రో–ప్లాట్స్. టెన్నిస్ కోర్టు అంత వైశాల్యం ఉండి, ఇల్లు, తోట కలిసిఉన్న ఈ స్థలాలు దారిద్ర్య నిర్మూలనకు ఎంతో దోహదంచేస్తాయి ఈ స్థలాల్లో నిరుపేద కుటుంబాలు వారికి అవసరమైన పళ్ళు కూరగాయలు పండించుకోవచ్చు. అదనపు ఉత్పత్తిని అమ్ముకోవచ్చు. కూలిపని చేసుకునే వీరికి, వారి స్థలంలో పండిన కూరగాయలు, పళ్ళు అమ్మగా వచ్చిన డబ్బు పేన్నీళ్ళకి చన్నీళ్ళలా తోడౌతుంది.

**భారతదేశంలో వ్యవసాయానికి సంబంధించిన పనులన్నీ చాలావరకూ మహిళలే చేస్తున్నా, కేవలం 7 శాతం మంది మహిళలే వ్యవసాయ భూమిపై చట్టపరమైన హక్కును కలిగివున్నారు. చట్టపరమైన హక్కులు లేని కారణంగా మహిళలు దోపిడీకి గురయ్యే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. అంతేకాక, భూమిపై వారికి హక్కు లేనందున వారికి అవకాశాలు కూడా తగ్గుతాయి .**

ఈ ఇంటి పెరళ్ళు లేదా మైక్రో (సూక్ష్మ) ప్లాట్లు మూడు రాష్ట్రాలలో – కర్నాటక, పశ్చిమ బెంగాల్ మరియు ఒడిస్సా రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రోత్సహించబడుతున్నాయి. ఈ చొరవతో 430,000 పేకు పైగా కుటుంబాలు కొత్తగా భూమి సొంతదారులు అయ్యారు.

ఆంధ్ర ప్రదేశ్ లోని మహిళలకు పారాలీగల్స్ (అసమగ్ర న్యాయ

## శక్తి కథ : మహిళలకు, ఆడపిల్లలకు ఆస్తి హక్కులు ...

శక్తి, సగర్వంగా పట్టాను అందుకుంది. ఆమె ఇప్పుడు ఆ భూమికి సొంతదారు. గతంలో ఆమె నిరుపేద, భూమిలేని కూలీ. రోజుకి 50–60 రూపాయల కన్నా ఆదాయం లేక ఆమెకి పూట గడవడం కూడా కష్టంగా ఉండేది. ఆంధ్ర ప్రదేశ్లోని చిత్తూరు జిల్లాకి చెందిన ఆమెకు తన గ్రామంలో పెద్దగా అవకాశాలు లేవు ఆమె పని ఉన్న సమయాల్లో వ్యవసాయ కూలీగా పనిచేసేది. వ్యవసాయపు పనులు లేని రోజుల్లో ఆమె రాళ్ళుకొట్టే పని చేసేది. ఆ పని శరీరానికి ఎంతో కష్టం కలిగించేదే కాక అపాయకరమైనది కూడా. ఆమె కట్టుకోవడానికి ఒకే బట్ట ఉండేది. పిల్లలకు గంజి మాత్రమే పెట్టగలిగేది. శక్తి కి సురక్షితమైన భూమి హక్కు లభించాక ఆ పరిస్థితి అంతా మారిపోయింది.

భూమి మహిళల చేతుల్లో ఉంటే, అది విశేషమైన రీతిలో ఆ సమాజం యొక్క సమగ్ర ఆర్థిక మరియు సామాజిక ఆరోగ్యం పై అనుకూల ప్రభావాన్ని చూపించగలదని ఆర్.డి.ఐ. అనుభవం మీద తెలుసుకుంది కుటుంబ పోషణ, ఆరోగ్యం మెరుగుపడినప్పుడు, పిల్లలు బడికి వెళ్ళి, బడిలో ఎక్కువ కాలం కొనసాగే అవకాశం ఉంటుంది. స్త్రీలు గృహ హింస బారిన పడే ఆస్కారం తక్కువగా ఉంటుంది. మహిళలకు భూమిపై హక్కు కల్పించడమన్నది చాలా కష్టసాధ్యమైన పని. కానీ భారతదేశంలోనైనా, మరే దేశంలోనైనా కూడా తప్పకుండా చెయ్యవలసిన పని ఇది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు వరల్డ్ బ్యాంక్ భాగస్వామ్యంతో ఆర్.డి.ఐ. ఒక భూమి కొనుగోలు కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమం సూక్ష్మ రుణాలు ఇచ్చే తరహాలో నిర్వహించబడుతుంది. నిరుపేద ప్రజలు, ముఖ్యంగా మహిళల స్వయం సహాయక బృందాలు మార్కెట్లోని భూమిని కొనుగోలు చెయ్యడానికి అవసరమైన ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి పొందడానికి అర్హులు. శక్తి మరియు ఆ గ్రామంలోని భూమిలేని ఇతర మహిళలు కలిసి ఒక స్థలాన్ని కొనడానికి సమిష్టిగా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. స్థానికంగా ఉండే పారా లీగల్ సిబ్బంది సహాయంతో భూమి అమ్మకందారులతో సంప్రదింపులు జరిపి ఆ భూమిని ముక్కలుగా చేసి వారిలో వారు పంచుకున్నారు.

ఈరోజు శక్తికి తన ఇంట్లో, తన ఊరిలో ఒక కొత్త గుర్తింపు ఉంది. తన భూమి మీద వచ్చే ఆదాయంపై ఆమెకు అధికారం ఉంది. ఆమె ఇప్పుడు తన పిల్లలకు అన్ని కీలకమైన సూక్ష్మ పోషకాలతో కూడిన ఆహారాన్ని ఇవ్వగలదు అంత కంటే ముఖ్యంగా శక్తి ఇప్పుడు తన పిల్లలని స్కూలుకు పంపించగలుగుతోంది. అలా వారి ఉజ్వల భవిష్యత్తుకు అవకాశం కలుగచేస్తోంది.

"మా భూమి" అని చూపిస్తుంది శక్తి తమ వెనుక ఉన్న పొలాన్ని చూపిస్తూ. ఇప్పుడు ఇంగ్లీషు చదువుతున్న ఆమె కూతురు "దిస్ ఈజ్ అవర్ లాండ్" అని ఆంగ్లంలో తర్జుమా చేసి చెబుతుంది. శక్తికి, ఆమె కుటుంబానికి ఆ కొద్దిపాటి భూమి ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చిపెట్టింది.

నిపుణులు) అందించిన న్యాయసహాయం

స్త్రీలకు ఆస్తిపై హక్కులు కల్పించడం మీద పెట్టిన పెట్టుబడి వలన ఆ ప్రభావం విశేషమైన రీతిలో ఆమె కుటుంబానికీ, గ్రామానికీ, ఇంకా ఆ పరిధిని దాటి కూడా వ్యాపిస్తుంది. కానీ సాధారణంగా ఈ లోకంలో మహిళలు ఆహారోత్పత్తి బాధ్యత తీసుకున్నా – అభివృద్ధి చెందుతున్న దేశాలలో దాదాపు సగం వరకూ ఆహారాన్ని మహిళలే ఉత్పత్తి చేస్తున్నారు – వారు పనిచేసే కమతాలపై సాధారణంగా వారికి చట్టపరమైన హక్కులు ఉండవు. ఆ పొలాలలో వారు కష్టపడి పనిచేసినా వారికి ఆ భూములు వారసత్వంగా వచ్చే అవకాశం కానీ, సొంతం అయ్యే అవకాశం కానీ ఉండవు. వారి భర్త, తండ్రి, లేక సోదరుడు అనారోగ్యం, హింస, వలసల కారణంగా దూరమైతే ఈ మహిళలు ఆ భూమిని కోల్పోయే ప్రమాదం ఉంది. భూమి పోగొట్టుకోవడం అంటే చాలా సందర్భాలలో వారి ఆహారం, ఆదాయం, నివాసం పోగొట్టుకున్నట్లే.

అన్నపూర్ణగా పేరు గాంచిన  ఆంధ్ర  ప్రదేశ్ భారతదేశంలోని అతి పేద రాష్ట్రాలలో ఒకటి. ఈ రాష్ట్రంలో సగానికి పైగా జనాభా దారిద్ర్యంతో బతుకుతున్నారు. దాదాపు సగంమంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. రాష్ట్రంలో 14 శాతం మంది గ్రామీణ కుటుంబాలకి   కొద్దిపాటి భూమి కూడా లేదు. వీరు వారి బంధువుల ఇళ్ళలోనూ, వారి యజమానుల పొలాల్లోనూ , ప్రభుత్వ స్థలాలు, లేదా ఇతర ఖాళీ స్థలాలలో కాపురముంటారు.

వీరిలో చాలామంది మహిళలు ప్రభుత్వ భూములపైన, పోరంబోకు భూములపైన జీవిస్తూ ఉంటారు. చాలా సందర్భాలలో ఈ కుటుంబాలు గత ఎన్నో తరాలుగా ఇటువంటి పరిస్థితులలోనే జీవిస్తున్నారు. భూమి వారిది కాదు కాబట్టి , ఏ క్షణంలోనైనా

## Issues and Themes of LEISA INDIA Published in English 1999-2012

V.1, No. 1, 1999 - Markets for LEISA and Organic products
V.1, No. 2, 1999 - Stakeholders in Research
V.1, No. 2, 1999 - Restoring biodiversity

V.2, No. 1, 2000 - Desertification
V.2, No. 2, 2000 - Farmer innovations
V.2, No. 3, 2000 - Farming in the forest
V.2, No. 4, 2000 - Monocultures towards sustainability

V.3, No. 1, 2001 - Coping with disaster
V.3, No. 2, 2001 - Go global stay local
V.3, No. 3, 2001 - Lessons in scaling up
V.3, No. 4, 2001 - Biotechnology

V.4, No. 1, 2002 – Managing Livestock
V.4, No. 2, 2002 - Rural Communication
V.4, No. 3, 2002 - Recreating living soil
V.4, No. 4, 2002 - Women in agriculture

V.5, No. 1, 2003 - Farmers Field School
V.5, No. 2, 2003 - Ways of water harvesting
V.5, No. 3, 2003 - Access to resources
V.5, No. 4, 2003 – Reversing Degradation

V.6, No. 1, 2004 - Valuing crop diversity
V.6, No. 2, 2004 - New generation of farmers
V.6, No. 3, 2004 - Post harvest Management
V.6, No. 4, 2004 - Farming with nature

V.7, No. 1, 2005 - On Farm Energy
V.7, No. 2, 2005 - More than Money
V.7, No. 3, 2005 - Contribution of Small Animals
V.7, No. 4, 2005 - Towards Policy Change

V.8, No. 1, 2006 - Documentation for Change
V.8, No. 2, 2006 - Changing Farming Practices
V.8, No. 3, 2006 - Knowledge Building Processes
V.8, No. 4, 2006 - Nurturing Ecological Processes

V.9, No. 1, 2007 - Farmers Coming together
V.9, No. 2, 2007 - Securing Seed Supply
V.9, No. 3, 2007 - Healthy Produce, People and Environment
V.9, No. 4, 2007 - Ecological Pest Management

V.10, No. 1, 2008 - Towards Fairer Trade
V.10. No. 2, 2008 - Living soils
V.10, No. 3, 2008 - Farming and Social Inclusion
V.10, No. 4, 2008 - Dealing with Climate Change

V.11, No. 1, 2009 – Farming Diversity
V.11, No. 2, 2009 – Farmers as Entrepreneurs
V.11, No. 3, 2009 – Women and food sovereignty
V.11, No. 4, 2009 – Scaling up and sustaining the gains

V.12, No. 1, 2010 – Livestock for sustainable livelihoods
V.12, No. 2, 2010 – Finance for farming
V.12, No. 3, 2010 – Managing water for sustainable farming

V. 13, No.1, 2011 – Youth in farming
V. 13, No.2, 2011 – Trees and farming
V. 13, No.3, 2011 – Regional food systems
V. 14, No.1, 2012 –  Insects as allies
V. 14, No.2, 2012 –  Greening the economy
V. 14, No.3, 2012 – Farmer Organisation
V. 14, No.4, 2012 – Combating Desertification

V. 15, No.1, 2013 – SRI: A scaling up success

వారు ఆ భూమి వదిలిపెట్టి రావలసి ఉంటుంది కాబట్టి వారు పంట దిగుబడి పెంచడానికి ఆ భూమిపై ఏ విధమైన పెట్టుబడీ పెట్టలేరు.

ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి భారత దేశ ప్రభుత్వం గట్టిగా ప్రయత్నం చేస్తోంది – ఇప్పుడు ఈ మహిళలు వ్యవసాయం సాగిస్తున్న భూములపై వారు చట్టపరమైన హక్కు సంపాదించే మార్గాలను ఏర్పరుస్తోంది. దురదృష్టవశాత్తూ వీరిలో చాలామందికి వారి దరఖాస్తులను పంపడానికి అవసరమైన సమాచారం, న్యాయపరమైన సహాయం అందుబాటులో లేవు.

43,000 నిరుపేద, భూమిలేని మహిళలకు, వారి కుటుంబాలకు భూమిపై హక్కులు, స్థిరత్వం, భద్రత, అవకాశం కల్పించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక సరికొత్త బృహత్కర ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమత సొసైటీ, ఆర్.డి.ఐ. – ఇండియా, మరియు లాండెసా ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్నారు.

నవంబర్, 2010 లో మొదలైన ఈ కార్యక్రమం, భూమిలేని నిరుపేద మహిళలను గుర్తించి వారికి సహాయపడడంలో పారాలీగల్ సిబ్బందికి శిక్షణనిస్తుంది. ఈ కార్యక్రమంలో పారాలీగల్ సిబ్బంది భూమిలేని మహిళలకి, వారు ప్రస్తుతం ఉంటున్న భూమిపై పట్టా సంపాదించడానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలో నేర్పిస్తారు. వారి భూమిపై వారికి సర్వ హక్కులు సంక్రమించేవరకూ ఈ మహిళలకు పారాలీగల్ సిబ్బంది అడుగడుగునా సహాయపడుతూ ఉంటారు. ఇప్పటివరకూ 244 మంది పారాలీగల్ శిక్షణ పొంది, గ్రామాలలో

## భూహక్కులకు సంబంధించి ప్రస్తుతం భారతదేశంలో ఆర్.డి.ఐ. చేస్తున్న కృషి

### హోమ్స్టెడ్ ప్లాట్లు (ఇంటికీ, పెరటికీ సరిపోయే స్థలాలు)

అస్సలు భూమి లేని కుటుంబాలకు ఎకరంలో పదవ వంతు భూమి ఇచ్చినా,వారు ఆ స్థలంలో ఇల్లు కట్టుకుని, పశువులను పెంచుకుని, ఆహారాన్ని పండించుకోగలరని ఆర్.డి.ఐ. చేసిన అధ్యయనం నిరూపించింది. భారతదేశంలోని 17 మిలియన్ల మంది భూమిలేని గ్రామీణ కుటుంబాలకు ఇంటికీ, పెరటికీ సరిపోయే స్థలాలను కేటాయించమని ఆర్.డి.ఐ. సిఫార్సు చేసింది.

### న్యాయ చైతన్యం

భూమిలేని 17 మిలియన్ల గ్రామీణ కుటుంబాలే కాక, భారతదేశంలో కనీసం మరొక 40 మిలియన్ల కుటుంబాలకు, తరతరాలుగా వారు నమ్ముకున్న వారి భూములపై వారికి చట్టబద్ధమైన హక్కులు లేవు. వీరికి కనుక వారి హక్కులను గురించి తెలియచెప్పి, వారి భూములకు పట్టాలు ఎలా తెచ్చుకోవాలో నేర్పించినట్లయితే పేదప్రజలలో భూస్వామిత్వం మరింత పెరగగలదు. ఆర్.డి.ఐ. సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్లకు భూచట్టాలకు సంబంధించిన అంశాలలో శిక్షణ ఇస్తుంది. ఇలా శిక్షణ పొందినవారు పేద ప్రజలకు వారి భూములపై వారికి గల హక్కును తెలియచెప్పి, ఆ భూములకు సరైన పట్టాలు పొందడంలో సహాయపడతారు. ఈ భూములపై చట్టబద్ధమైన హక్కును సంపాదించినట్లయితే ఇంక వారిని ఎవరూ ఆ భూమిని వదిలిపెట్టి పెళ్ళమనరు. అంతేకాక వీరిప్పుడు రుణాలు, ప్రభుత్వ సేవలు పొందడానికి అర్హులు. ఇప్పుడు వీరు వారి భూములపై పెట్టుబడి పెట్టడానికి వెనుకాడరు. వీరిప్పు)డు ఆ భూమి వలన నిజమైన లాభం పొందగలరు. ప్రభుత్వంతో కలిసి ఇటువంటి ప్రయత్నాలు మొదలుపెట్టడానికి ఎంతో అవకాశం ఉంది. ఇటువంటి ప్రయత్నాలు ఆర్.డి.ఐ. ఒడిషా మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో క్రియాశీలకంగా చేపడుతోంది.

### పంట భూములు కౌలుకి ఇవ్వడం

1960 నుండి పంట భూములు కౌలుకి ఇవ్వడం అన్నది భారతదేశంలో నిషేధించడం జరిగింది. కానీ నమోదుకాని కౌలు ఏర్పాట్లు విరివిగా కొనసాగుతూనే ఉన్నాయి. కౌలుదారీ ఆంక్షలు వ్యవసాయ సామర్ధ్యం మరియు న్యాయంపై ప్రతికూల ప్రభావాన్ని కలుగచేసినట్లు పరిశోధనలు తెలిపాయి. మరింత సముచితమైన నియమనిబంధనలతో కూడిన కౌలు ఒప్పందాలు అవలంభించినట్లయితే, ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు భూమి అందుబాటులోకి తెచ్చి పంట భూముల సామర్థ్యాన్ని పెంచవచ్చు.

www.leisaindia.org













▪ పారా లీగల్ (అసమగ్ర న్యాయ నిపుణురాలు) గా శిక్షణ పొందిన మహిళ సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పనిచేయడం మొదలుపెట్టారు. మార్చి 2012 నాటికి 4300 గ్రామాలలో 43,000 మంది మహిళలని గుర్తించి, వారి భూములపై వారు పట్టాలు పొందే ప్రక్రియలో వారికి తోడ్పడడానికి 430 మంది పారాలీగల్ సిబ్బందిని తయారుచేయ్యాలన్నది ఆర్.డి.ఐ. యొక్క లక్ష్యం.

సురక్షితమైన భూహక్కులు కలిగి ఉండడం వలన వారి పరిస్థితిలో మౌలికమైన మార్పులు చోటుచేసుకున్నాయి. భూమిపైన పెట్టిన పెట్టుబడి వలన దిగుబడి పెరిగింది. తద్వారా కుటుంబం యొక్క పోషణ మరియు ఆరోగ్యం మెరుగుపడ్డాయి. ఆ మహిళలు వారి పిల్లలను పాఠశాలకుకూడా పంపగలుగుతున్నారు. సుస్థిరమైన, సుసంపన్నమైన, ప్రశాంతమైన సమాజాల నిర్మాణానికి విస్తృతంగా పంచబడిన, సురక్షితమైన భూస్వామ్య పద్ధతి పునాదిరాయి వంటిది. ఆంధ్ర ప్రదేశ్ లో దాదాపు 280,000 మంది, భూమి లేనివాళ్ళు ఇప్పుడు భూమి సొంతదారులయ్యారు.

మొట్టమొదటసారి ఆంధ్ర ప్రదేశ్ లో రూపొందించిన ఈ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ మోడల్ త్వరితంగాను, తక్కువ ఖర్చుతోను న్యాయ సహాయాన్ని అందించడంలో విజయవంతమయ్యింది. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో అమలుచేసే భూవితరణ కార్యక్రమాలకు ఈ నమూనా ఆదర్శంగా నిలిచింది.

## భూమిపై మహిళల హక్కు

మహిళల చేతుల్లో భూమి ఉన్నట్లయితే, ఆ సమాజం యొక్క సమగ్ర ఆర్థిక, సామాజిక ఆరోగ్యంపై అద్భుతమైనటువంటి అనుకూల ప్రభావం కలుగుతుందని ఆర్.డి.ఐ. సంస్థ అనుభవం మీద తెలుసుకుంది. కుటుంబ పోషణ, ఆరోగ్యం మెరుగుపడడంతో పిల్లలు బడికి వెళ్లి బాగా చదువుకుని, ఎక్కువ కాలం బడిలో కొనసాగే అవకాశం ఉంది. మహిళలు గృహ హింస బారిన పడే ఆస్కారం కూడా తక్కువగా ఉంటుంది. మహిళలకు భూమిపై హక్కులు కల్పించడం అన్నది చాలా కష్టసాధ్యమైన విషయం. కానీ భారతదేశంలోనైనా, మరేదేశంలోనైనా కూడా అది చాలా ముఖ్యమైన, చేసితీరవలసిన పని.

**T Haque**
E-mail: drt.haque@gmail.com

**Gregory Rake**
Rural Development Institute (RDI)
2nd floor, #53 Lodhi Estate,
New Delhi, India,110003
E-mail: gregoryr@rdiland.org
Website: www.rdi-india.org

**ఆంగ్ల మూలం: లిసా ఇండియా సంపుట 13, సంచిక 4, డిసెంబర 2011**